بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7 సంచిక : 8

వార్షిక చందా 575/-రూ॥

24 ఫిబ్రవరి, 2022 క్రీ, శ. 22 రజబ్ 1443 హి, ఖ. 24 తబ్లీఘ్, 1401 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَوۡ تَرٰۤی اِذۡ وُقِفُوۡا عَلَی النَّارِ فَقَالُوۡا

یٰلَیۡتَنَا نُرَدُّ وَلَا نُکَذِّبَ بِاٰیٰتِ رَبِّنَا

وَنَکُوۡنَ مِنَ الۡمُؤۡمِنِیۡنَ ﴿۲۸﴾ (الانعام:28)

**అనువాదం:** ఇంతకు ముందు వారు దాచునదంతయు వారికి తెలిసి వచ్చింది నిజము. వారు తిరిగి పంపబడినను కూడ వారు తప్పక వారిని ఆవబడిన దానినే మరల చేయుదురు. నిశ్చయముగా వారు అసత్యవాదులు. **(అన్ఆమ్: 28).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## నేటి కాలంలో ఇస్లాంపై చేయునటి ఆరోపణలను దూరం చేయడం ప్రతి ఒక్క ముసల్మానుడి కనీస బాధ్యత.

హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:

మరల ఇలా తెలిపారు: " ఇంకా మన వ్యతిరేకులలో నుండి అనేక మంది మన జమాఅత్‌లో చేరుపోవలసినట్లుగా నిర్ణయించబడింది. వారు వ్యతిరేకిస్తున్నారు. కాని దేవదూతలు మాత్రం వారిని చూసి చివరికి మీరు కూడ ఈ జమాఅత్‌లోనే చేరిపోవలసి ఉన్నది అని నవ్వుకుంటున్నారు. వారు మన గోప్య సమాజికులు ఒక రోజు తప్పకుండా వారు కూడ మనలో కలిసిపోతారు. "

నేటి కాలంలో ఇస్లాంపై చేయునటి ఆరోపణలను దూరం చేయడం ప్రతి ఒక్క ముసల్మానుడి కనీస బాధ్యత. ఈ ఆరోపణలను దూరం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావడమే నేటి కాలపు గొప్ప ఆరాధనగా భావించబడును. నేడు ఇస్లాంకు చెడును, అవహేళనలను ఆపాదిస్తున్నారు. కావున తమ ఉపన్యాసాలు, రచనలు అదే విధముగా తమ తెలివి తేటల ద్వారా వాటిని ఈ ప్రపంచం నుండి దూరం చేయుటకు స్వచ్ఛతతో ప్రయత్నించవలెను. ఒకవేళ ఎవరికైన ఈ ప్రపంచంలోనే భోగభాగ్యాలు లభించినచో ఏం ప్రయోజనం?. ఒకవేళ ఈ ప్రపంచంలోనే ప్రతిఫలమును పొందినచో ఏమి సాదించినట్లు?. పరలోక పుణ్యమును కూడ సంపాదించుకోండి. దానికి పరిది అంటూ ఏమి ఉండదు. ఏ విధముగానైతే దేవునికి తన దైవత్వం పట్ల ఉత్సాహం ఉన్నదో అదే విధముగా ప్రతి ఒక్కరికి కూడ దేవుని దైవత్వం, ఏకత్వంపై ఉత్సాహం ఉండాలి. ఆలోచించి చూడండి. మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వంటి అమాయకుడు ఈ ప్రపంచంలో మరెక్కడ లభించును. వారికి ఆపాదించని చెడు, దూషణలు, అబంధాలు లేనేలేవు. ముసల్మానులు ఏమి పట్టనట్లు కూర్చునే సమయమేనా ఇది?. ఒకవేళ నేడు ఎవరో ఒకరు వాటిని ఖండించుటకు నిలబడనిచో సత్య నిదర్శనమును చూపుతూ అసత్యుల నోటిని మూయించనిచో అవిశ్వాసులు మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అపనిందలను మోపడాన్ని, ప్రజలను మార్గభ్రష్టులను చేయడాన్ని సమంజసంగానే భావిస్తారు. అలాంటి వారు తప్పకుండా ప్రశ్నించబడుతారు అనే విషయాన్ని కూడ గుర్తుంచుకోండి. కావున మీకు ఉన్నటు వంటి విజ్ఞానం, అవగాహనలను ఈ మార్గంలో ఖర్చు చేయండి. ప్రజలను ఈ క్లిష్ట పరిస్థితుల నుండి కాపాడండి. హదీస్ ద్వారా తెలియునదేమనగా ఒకవేళ మీరు దజ్జాల్‌ను చంపకున్నాకూడ అది ఒక రోజు తానుగానే చచ్చును. .....13వ శతాబ్దం నుండి ఈ సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి. వాటిని రూపుమాపు సమయం సమీపించినది. కావున ప్రతి ఒక్కరు తమకు సాధ్యమైనంత మేరకు ప్రయత్నించ గలరు. తేజస్సును, ప్రకాశమును ప్రజలకు చూపించుము.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 355-356, 357

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ విజ్ఞానం మేరకు శ్రేష్టతను కోరుకుం టున్నాను. నీ శక్తి సామార్థ్యముల నుండి బలాన్ని కోరుకుంటున్నాను. నీ గొప్ప గొప్ప అనుగ్రహాలను నుండి అనుగ్రహాన్ని కోరుకుం టున్నాను. నీవు శక్తిమంతుడవు, నేను బలహీనుడను. నీవు సర్వజ్ఞుడవు, నేను అజ్ఞానిని. గోప్యమైన విషయాలను కూడ నీవు ఎరుగు దువు. ఓ నా అల్లాహ్! ఒకవేళ నేను , చేపట్టిన ఈ పని నా కొరకు, నాధర్మమునకు, నా ఉపాదికి, నా వృత్తికి లాభదాయకమైనచో (లేదా ఈ సమయంలోగాని, భవిష్యత్తులో గాని ప్రయోజ నకరమైనచో) నీవే ఆ పనిని విజయవంతము చేయుము, నా కొరకు సులువుగా చేయుము, ఆ పనిలో నాకు శుభములను కల్గించుము, ఒకవేళ ఆ పని నాకు గాని, నా ధర్మమునకు గాని, నా ఉపాదికి గాని, నా వృత్తి రీత్య నష్టమును కల్గించున దైనచో (నేడు లేదా భవిష్యత్తులో నష్టాన్ని కల్గించునదైనచో ) దానిని నా నుండి దూరము చేయుము, ఎక్కడైతే నాకు శ్రేయస్సుకరమో అక్కడే నాకు అనుగ్రహించుము, ఆపై నాకు సంతృప్తిని కల్గించుము. కథకుడు ఇలా తెల్పినాడు: హుజూర్ (స) ఇలా తెల్పినారు: దుఆ చేయుచున్నప్పుడు తలపెట్టునట్టి పని పేరును కూడ ఉచ్చరించగలరు. (సహి బుఖారి, సంపుటి 2, కితాబు త్తహజ్జుద్).

ఈ విశ్వమంతయు ఒకే అనుబంధంతో ముడివేయబడింది. కావున ఒకటి మరోకదానిపై ఆధారపడి ఉన్నాయి. మానవ సృష్టియే ముఖ్య లక్ష్యం. జంతువులే వారి మొదటి ఆహారం.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్నహల్ అధ్యాయపు 23వ సూక్తి **ఇలాహుకుం ఇలాహున్ వ్వాహిద్ ఫల్లజీన లా యుఃామినూన బిల్ ఆఖిరతి ఖులూబుహుం మునికిరతున్ వహుం ముస్తక్‌బిరూన్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: మీ దేవుడు ఒక్కడే అని తెలుపడం సాధారణమైన వాగ్దానం కాదు. పవిత్ర ఖుర్ఆన్ తిరస్కరులను ఉద్దేశిస్తూ సంభాషించు నప్పుడు కేవలం వాగ్దానాలు మాత్రమే చేయదు. ఎందుకనగా ఉత్తుత్తి వాగ్దానాలు ఎలాంటి ప్రభావాన్ని చూపవు. అందుకే పవిత్ర ఖుర్ఆన్ ఇలాంటి సందర్భాలలో రెండింటిలో ఒక మార్గమును తప్పకుండా ఎంచుకుంటుంది. ఒకటి వాగ్దానం చేసిన తరువాత అందుకు ఆధారాలనైన చూపుతుంది లేదా ఆధారాలను చూపిన తరువాత వాటి ఫలితాలనైన చూపుతుంది. ఇవే రెండు స్వాభావికమైన విధానాలు. వీటి ద్వారనే మానవుని మేధస్సు సంతృప్తిని పొందుతుంది. ఈ రెండు విధానాలు కూడ తమకంటూ ఒక ప్రత్యేక ప్రభావాన్ని కల్గియున్నాయి. కొన్ని సందర్భాలలో వాగ్దానం చేసిన తరువాత ఆధారాలను చూపడం ప్రభావితం చేస్తుంది. మరి కొన్ని సందర్భాలలో ఆయా సంఘటనలను గుర్చి వివరించిన తరువాత వెలువడు ఫలితాలను తెల్పినచో ప్రయోజనకరంగా ఉంటుంది. కావున ఇక్కడ రెండవ విధానమును ఎంచుకోవడం జరిగింది. మొదటి సూక్తికి విజ్ఞతతో కూడిన ఫలితాన్ని వివరించినది.

మొదటి సూక్తిలో రెండు అంశాలను ప్రస్తావించడం జరిగింది. మొదటి అంశం ఈ విశ్వమంతయు ఒకే అనుబంధంతో ముడివేయబడింది. కావున ఒకటి మరోకదానిపై ఆధారపడి ఉన్నాయి. మానవ సృష్టియే ముఖ్య లక్ష్యం. జంతువులే వారి మొదటి ఆహారం. జంతువులు చెట్లు మొదలైన వాటి నుండి ఆహారంను సేకరించెవి. వాటికి కావలసిన మొక్కలు, చెట్లు వర్షపు నీటితో పెరిగి పెద్దవి అయ్యేవి. ఆ నీటినే మానవుడు త్రాగడానికి ఉపయోగించుకునేవాడు. మరల ఆ నీటి ద్వారనే మానవుడు తనకు కావలసిన ఆకుకూరలు, కూరగాయలను పండించసాగాడు.

(తరుపరి సంచికలో)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## దేశ పాలకుల కొరకు

## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఆదర్శమూర్తులు

అనువాదము: న్యాసములను అర్హులైన వారికి అందజేయమని అల్లాహ్ ఆజ్ఞ. ప్రజలలో న్యాయము చేయవలసి వచ్చినప్పుడు న్యాయ సమ్మతముగనే నిర్ణయించుము. అల్లాహ్ నీకు బోధించినదే నిశ్చయముగా ఉత్తమమైనది. అల్లాహ్ నిశ్చయముగా సర్వశ్రవణ సమర్థుడు. సర్వసాక్షి. (అన్నిసా:59)

అనువాదము: మేము వారికి ప్రపంచములో బలము ప్రసాదించినచో వారు ప్రార్థనలు (నమాజ్) సలుపుదురు. దానములు (జకాత్) చేయుదురు. సత్కర్మలకై ఆదేశింతురు. పాపపు కార్యముల నుండి నివారించువారే (శరణార్థులైన విశ్వాసులు) వీరు. మొత్తము కార్యముల అంతము అల్లాహ్ చేతిలో నున్నది. (అల్ హజ్:42)

అనువాదము: నిశ్చయముగా దీనిలో (స్వర్గములో) నీవు గాని (నీ సహచరులు గాని) ఆకలితో నుండరని, నీవు నగ్నముగా నుండవని (నిర్ణయించబడినది). నీకు దాహముండదు. ఎండలో బాధ పడవు.

(తాహా:119,120)

గౌరవనీయులైన సభాధ్యక్షులు, మరియు గౌ॥ సభికులారా!. నేను మూడు సూక్తులను పఠించి, వాటి అనువాదమును వినిపించినాను. వీటిలో ఒక దేశము లేదా ఎటువంటి ప్రభుత్వమును పాలించు పాలకులకు లేదా పౌరులకు అయినను ఇరువురికి స్పష్టమైన సందేశము, ప్రణాళిక ఇవ్వనైనది.

ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నీతి, నిజాయితితో జరగవలెనని పౌరులకు ఉపదేశించబడెను. నీతిమంతులు, జాతీయ బాధ్యతలను నెరవేర్చు ప్రతిభావంతులైన పాలకులను ఎన్నుకొనుట లేదా నియమించుటకు నిజాయితితో ప్రయత్నించవలెను. ప్రభుత్వము ఏర్పడిన తర్వాత దేశ పాలకులు సంపూర్ణ న్యాయము, నిజాయితితో కులమతాలకతీతంగా, నిష్పక్షపాతంగా పౌరుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించవలెను.

ప్రజల హక్కులలో భాగంగా ప్రాథమిక అవసరాలను తీర్చుట, కనీసం ఏ ఒక్కరు ఆకలితో అలమటించకుండా, ప్రతి ఒక్కరికి త్రాగుటకు శుభ్రమైన మంచి నీరు అందించుటకు ప్రయత్నించవలెను. శరీరమును కప్పుకొనుటకు వస్త్రములు, ప్రభుత్వ వనరులను బట్టి తలదాచుకొనుటకు గృహము అందించవలెను. ఇందు కొరకు ఇస్లాం జకాత్ (విధి దానము), పన్నుల వ్యవస్థను జారీ చేసెను.

అనంతరం ప్రజల విశ్వాసము, నమ్మకమును బట్టి ప్రార్థన చేయుటకు స్వేచ్ఛ కల్పించుట, మస్జిదులు, చర్చిలు, సీనగాగ్, మందిరముల గౌరవము, రక్షణకు తగిన ఏర్పాట్లు చేయుట ప్రభుత్వ కర్తవ్యము.

ప్రజలు తమతో పాటు ఇతరులకు కూడ సత్ప్రవర్తన, సద్గుణములు, న్యాయమును ఉపదేశించు టకు అలవాటు పడే విధంగా ఒక సమాజమును నిర్మించుటకు కృషి చేయవలెను. ప్రజలు తమతో పాటు ఇతరులను కూడ ప్రాపంచిక లేదా ధార్మిక పనులైనను సామాజిక లేదా ఆర్థిక చెడు పనుల నుండి నివారించుటకు ప్రయత్నము చేస్తుండవలెను.

ఈ సంక్షిప్త పరిచయ పదాల తర్వాత ఇప్పుడు మనము ఒక దేశ పాలకునిగా సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శము ఎలా వుండెనో పరిశీలించుటకు పవిత్ర మదీనా నగర పాలనను వేగంగా చుట్టేద్దాం.

ప్రవక్తృత్వ ప్రకటన అనంతరం పవిత్ర మక్కాలో అత్యంత కఠిన కష్టములు, బాధలతో కూడిన 13 సంవత్సరములు గడిపి అల్లాహ్ తఆలా ఆదేశముతో యస్రిబ్ వైపు వలస వెళ్ళు సంఘటన జరిగినది. మదీనా చేరుకున్న తర్వాత సామూహికంగా నమాజులను సలుపుటకు మస్జిద్ నిర్మాణము గురించి వారికి అన్నిటికంటే ముందు ఆందోళన కలిగినది. కావున మొదట 'ఖుబా' ప్రాంతములో వారు కొన్ని రోజులు విడిది చేసినందున అక్కడ ప్రథమ మస్జిద్ నిర్మించారు. తర్వాత మదీనాకు చేరుకొని వెంటనే ఇద్దరు అనాథ బాలల భూమి కొనుగోలు చేసి మస్జిద్ నబవీకి శంకుస్థాపన చేశారు. చాలా సాదా అయినను ఎంతో విశాలైన మస్జిద్ నిర్మించి, ఖర్జూరపు కొమ్మలతో కప్పు వేసిరి. ఈ విధంగా اَلَّذِیۡنَ اِنۡ مَّکَّنّٰہُمۡ فِی الۡاَرۡضِ اَقَامُوا الصَّلٰوۃَ దైవ ఆదేశము మేరకు సామూహిక నమాజ్ కొరకు ఏర్పాట్లు చేశారు. అనంతరం మదీనా నగర పరిపాలన వ్యవస్థను చక్కదిద్దుటకు దృష్టి సారించిరి.

మదీనా ప్రభుత్వము కూడ పుష్పములతో అలంకరించి లేకుండెనని గుర్తుంచుకోవలెను. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి ప్రజల అధిక ఓట్లతో గెలుపొంది మదీనా ప్రభుత్వమునకు అధినేత కాలేదు. గణించదగ్గ కొందరు విశ్వసనీయులు ఇస్లాం సందేశము, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప సద్గుణములతో ప్రభావితులై యస్రిబ్ రావాలని మనవి చేస్తుండిరి. మరొక వైపు అల్లాహ్ అభీష్టము ఈ నగరమును అవతార పురుషుని నగరముగా తీర్చిదిద్దాలని సంకల్పించెను. కనుక దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిస్సహాయ స్థితిలో రహస్యముగా తమ ఒక సహచరుడు హజ్రత్ అబూబకర్ (రజి)తో కలిసి అక్కడికి చేరుకొంటుండిరి.

కాని అల్లాహ్ తఆలా యస్రిబ్‌లోని కొందరు అన్సార్‌ల హృదయములో ఎంతటి అభిమాన, విశ్వాస మనోభావాలను పుట్టించెననగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా గృహములో నివసించాలని ప్రతి ఒక్కరు ఆశిస్తుండిరి. మరికొంత కాలము తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబీకులు, ఇతర అనుచరులు సైతం మదీనా చేరుకున్నారు. అన్నిటికంటే ముందు తమ ఇల్లు, వాకిలి వదిలిపెట్టి వస్తున్న ముహాజిర్ల (వలసదారుల) నివాస ఏర్పాట్ల సమస్య తలెత్తెను. స్వయంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఒక పరదేసిగా అక్కడికి చేరుకొనిరి. ఎలాంటి ప్రభుత్వము గాని నిధి లేదా ఆర్థిక వ్యవస్థ లేకుండెను. తప్పని పరిస్థితులలో మక్కా నుండి వచ్చిన ఒక్కొక్క వలసదారునికి మదీనాలోని ఒక్కొక్క అన్సార్‌కు మధ్య సోదర బంధుత్వమును దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసిరి. ఈ సోదర బంధుత్వము ఎంతటి గొప్ప ఆదర్శముగా నిలిచెననగా కొందరు అన్సార్ వ్యక్తులు తమ సోదరులైన వలసదారులతో ఇట్లనిరి. ఇవి నా ఆస్తి పాస్తులు. వీటిలో సగ భాగము నీది. ఉత్తమ ప్రేమానురాగాలను ప్రదర్శిస్తు చివరికి ఇట్లనిరి. నాకు ఇద్దరు భార్యలున్నారు. ఒకరికి నేను విడాకులు ఇచ్చెదను. నిర్ణీత గడువు పూర్తి అయిన తర్వాత ఆమెతో నువ్వు వివాహము చేసుకోవచ్చును. కాని ఆ వలసదారుడు కూడ ఇట్లు బదులిచ్చెను. నీ ఆస్తి పాస్తులు నీకే చెందునుగాక! నాకు కేవలం దుకాణాల వీధి చూపెట్టి కొంత నగదు రుణంగా అందించుము. అనంతరం వారు త్వరలోనే తమ కాళ్లపై నిలబడడమే కాక ఇతరులకు ఆశ్రయము ఇచ్చే స్థాయికి చేరుకున్నారు. వీరు మదీనాలోని ముస్లిములు. మక్కా నుండి వలస వచ్చిన ముస్లిం అనుచరులు ముహాజిర్లు అనబడేవారు. వీరి ఐక్యత, సోదరభావము గురించి వివేకవంతమైన చర్యలను సంక్షిప్తంగా వివరించాను.

ఈ నగరములో ఇంకా ఏ ఏ జాతులు, వర్గములు నివసిస్తుండెనో, వాటిని తమ వెంట కలుపు కొనుటకు, ఐక్యత ఏర్పాటు చేయుటకు, ఒక వ్యవస్థలో చేర్చుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి ప్రణాళికలు రచించారు. మదీనాలో అప్పుడు యూదులు మూడు వర్గములలో ఖైన్‌ఖా వంశీయులు, నజీర్ వంశీయులు, ఖురైజ వంశీయులు నివాసముండేవారు. అన్యారాధకుల రెండు వర్గములు ఔస్, ఖజ్రజ్ ఉండెను.

ఈ ఐదు వర్గములలో ఎలాంటి వ్యవస్థ లేకుండెను. ప్రత్యేకంగా యూదుల మూడు వర్గములు స్వతంత్రంగా, స్వపరిపాలన రూపంలో విడి విడిగా వున్న కోటలలో నివాసముండేవారు.

రెండవ వైపు మక్కా ఖురైషీలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు మదీనాకు వలస పోయినందుకు, మదీనాలో బలపడుతున్నందుకు అవకాశము లభించినప్పుడు మదీనాపై దాడి చేసి ముస్లిములను అక్కడి నుండి తరిమి వేయుటలో సఫలము కావాలనని తహతహలాడుతుండిరి.

మదీనా లోపల, బయట ఇటువంటి పరిస్థితులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులకు అనగా అన్సార్ అయినను, వలసదారులైనను కలత కలిగిస్తుండెను. ఎంతగా అనగా స్వయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు ప్రశాంతంగా నిద్రపోలేక పోయేవారు. కావున కనీసం నగరములోని ముస్లిములు, ఇతర ముస్లిమేతర తెగలు ప్రత్యేకంగా యూదుల తెగలతో శాంతియుత వాతావరణంలో నివసించుటకు ఒక లిఖిత పూర్వక ఒప్పందము తప్పనిసరిగా కుదుర్చుకోవాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దూరదృష్టితో ఆలోచించిరి. దాని నియమ నిబంధనలు ఇట్లుండెను.

(1) ముస్లిములు, యూదులు పరస్పరం సానుభూతి, వినయముతో వుందురు, ఒకరు మరొకరిపై దౌర్జన్యము లేదా హింసకు పాల్పడరు.

(2) ప్రతి జాతికి ధార్మిక స్వేచ్ఛ వుండును.

(10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

అల్లాహ్ ప్రీతిని ఆకాంక్షిస్తూ విశ్వాసులు ఖర్చు చేయు స్థితుల రూపాన్ని గూర్చి అల్లాహ్ తాలా తెలిపాడు. వీరు అల్లాహ్ మార్గంలో ఎందుకు ఖర్చుచేస్తారనగా, మొదట వారు అల్లాహ్ తాలా ఆదేశాన్ని అనుసరిస్తూ అతని మార్గంలో ఖర్చు చేస్తూ అల్లాహ్ ప్రీతిని, సంతోషంను పొందు వారలగుటకు ఖర్చు చేస్తారు. రెండవది తమ జాతిని, తమ లక్ష్యాన్ని పటిష్ఠం చేయడం కోసం ఖర్చు చేస్తారు. నేటి కాలంలో ఇస్లాం యొక్క బోధనలు మరియు ప్రచారమును విస్తరింపజేయు బాధ్యత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు అప్పగించడం జరిగింది.

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు: ఈ రోజు ఒక దిర్హము ఒక లక్ష దిర్హములపై ఆధిక్యతను ప్రదర్శించినది. ఓ రసూలుల్లాహ్ (స) అలా ఎలాగా? అని అనుచరులు అడిగారు. అందుకు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు. ఒక వ్యక్తి వద్ద రెండు దిర్హములు మాత్రమే ఉన్నవి. అతడు వాటిలో నుండి ఒక దిర్హమును దైవ మార్గంలో ఇచ్చాడు. మరొక వ్యక్తి వద్ద లెక్కించలేనంత ధనము, ఆస్తులు ఉన్నాయి. అతడు అందులో నుండి ఒక లక్ష దిర్హములను దైవ మార్గంలో చెల్లించాడు.

ఈ జమాఅత్ పెరగడం కోసం, వ్యాపించడం కోసం, ఫలములను అందించడం కోసమే స్థాపించబడింది. శత్రువులు ఏ పన్నాగం కూడ ఈ జమాఅత్‌ను ఏమి చేయలేదు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ జమాఅత్ ఫలిస్తుంది, వ్యాపిస్తుంది.

జర్మనీ మహిళ నూతన అహ్మదీయురాలే అయినప్పటికి, అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు ఆలస్యమైనదని భావించి 19వేల యూరోలను చందాగా చెల్లించారు. ఆపై వారు ఇలా అన్నారు. ఈ నగదును నేను కారు కొనుగోలు చేయడం కోసం దాచుకున్నాను. కాని నా మనస్సులో ఎంతటి ఉత్సాహం కల్గినదనగా, మా జమాఅత్ పేరు వర్తమాన ఖలీఫా గారి నోటి వెంట వెలువడాలనే ఆకాంక్షతో మరియు అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారిలో చేరాలనే ఉద్దేశంతో చెల్లిస్తున్నాను.

భారత దేశపు మొదటి 10 రాష్ట్రాలు: కెరళ, జమ్ము కశ్మీర్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటకా, ఓడిసా, పంజాబ్, వేస్ట్ బెంగాల్, దిల్లి, మహారాష్ట్రా.

మొదటి 10 జమాఅత్‌లు: హైదరాబాద్, ఖాదియాన్, కెరలాయి, పిత్తా పిరం, కోయంబత్తూర్, బెంగుళూర్, కలకత్తా, కాలికట్, రిషినగర్, వేలాపాలం.

అల్లాహ్ తాలా త్యాగాలు చేయి వారందరి ధన, మన ప్రాణాలలో శుభములను కల్గించుగాకా!. ఆమీన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 07 జనవరి 2022, (07 సులహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

وَمَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمُ ابْتِغَآءَ مَرْضَاتِ اللّٰهِ وَتَثْبِيْتًا مِّنْ اَنْفُسِهِمْ كَمَثَلِ جَنَّةٍۭ بِرَبْوَةٍ اَصَابَهَا وَابِلٌ فَاٰتَتْ اُكُلَهَا ضِعْفَيْنِ ۚ فَاِنْ لَّمْ يُصِبْهَا وَابِلٌ فَطَلٌّ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ○ (البقرۃ:266)

అనువాదం: అల్లాహ్ ప్రీతిని కోరుచు, తమ ఆత్మలను శక్తిమంతములను చేసుకోనుటకు (తమ సంపదను) వినియోగించువారి స్థితి ఎతైన ప్రదేశము నందున్న ఉద్యానవనము వంటిది. ఆ తోటపై పెనువాన కురిసినప్పుడు అది అధికాధి ఫలములను అందించెను. పెనువాన కాక మంచు కురిసినను చాలు. మీరు చేయున దంతయు అల్లాహ్ చూచును. (బఖ్రహ్: 266).

పై సూక్తిలో దైవ మార్గంలో, అల్లాహ్ ప్రీతిని ఆకాంక్షిస్తూ విశ్వాసులు ఖర్చు చేయు స్థితుల రూపాన్ని గూర్చి అల్లాహ్ తాలా తెలిపాడు. వీరు అల్లాహ్ మార్గంలో ఎందుకు ఖర్చుచేస్తారనగా, మొదట వారు అల్లాహ్ తాలా ఆదేశాన్ని అనుసరిస్తూ అతని మార్గంలో ఖర్చు చేస్తూ అల్లాహ్ ప్రీతిని, సంతోషంను పొందు వారలగుటకు ఖర్చు చేస్తారు. రెండవది తమ జాతిని, తమ లక్ష్యాన్ని పటిష్ఠం చేయడం కోసం ఖర్చు చేస్తారు. నేటి కాలంలో ఇస్లాం యొక్క బోధనలు మరియు ప్రచారమును విస్తరింపజేయు బాధ్యత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు అప్పగించడం జరిగింది. కావున తమను విశ్వసించువారి బాధ్యత ఏమిటనగా, హజ్రత్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం లక్ష్యాన్ని పూర్తిచేయుటకు ధనమును, ప్రాణమును, సమయాన్ని త్యాగం చేయాలి. ప్రతి కాలంలో ప్రతి జాతిలో అవతరించిన ప్రతి అవతారపురుషుడు తమను విశ్వసించు వారిని ధన త్యాగమును చేయాలని ప్రోత్సహించారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమను అనుసరించువారితో మీరు ధార్మిక సేవ చేయుటకు దైవ మార్గంలో తమ ధనములో నుండి కొంత భాగాన్ని ఖర్చు చేయాలి. అప్పుడే మీకు నిజమైన విశ్వాసమును గూర్చి తెలుస్తుంది అని తెలిపారు. విశ్వాసులు నిశ్చయముగా దైవ మార్గంలో ఖర్చు చేస్తుంటారు. వారు ఇతరులపై ఉపకారంను ప్రదర్శించుటకు త్యాగాలు చేయరు. వారు కేవలం మన దైవం ఏదో ఒక విధముగా మనపట్ల హర్షంను వ్యక్తపర్చాలని, తమ మనస్సులను పటిష్టం చేయాలని, తమ ధనము ద్వారా బలహీనులకు బలాన్ని చేకూర్చాలని, ఏ లక్ష్యం కొరకు మనం నేటి కాలపు ఇమాంను మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన శిష్యుడి బైఅత్ చేశామో ఆ లక్ష్యాన్ని సాధించవలెననే ఉద్దేశంతో ఖర్చు చేస్తారు.

ఇలాంటి మనోవాంచనలను అధిగమిస్తూ ఆలోచిస్తుంటారు. వారి మనస్సు వారిని త్యాగాలుచేస్తూ అల్లాహ్ తాలా ప్రీతిని పొందాలని సూచిస్తుంటుంది. అలా వారు త్యాగాల ఉన్నత ప్రమాణాలకు చేరుకొనుటకు ప్రయత్నిస్తుంటారు. అల్లాహ్ తాలా కూడ అలాంటివారి త్యాగాలను స్వీకరిస్తుంటాడు. వారిని తన అనుగ్రహంతో అనుగ్రహిస్తాడు.

అల్లాహ్ తాలా మన మనస్సులను బాగుగా ఎరుగును. మన సంకల్పాలను కూడ ఎరుగును. అందుకే అతడు ఎవరు పెద్ద పెద్ద త్యాగాలు చేశారు, ఎవరు చిన్న త్యాగాలు చేశారు అని చూడడు. ఎక్కువ ధనమును చెల్లించారా? తక్కువ ధనమును చెల్లించారా? అని చూడకుండా కేవలం అల్లాహ్ తాలా సంకల్పాలకు అనుగుణముగా ప్రతిఫలాలను అనుగ్రహిస్తాడు. అందుకే ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు: అల్లాహ్ తాలా కొరకు ఖర్చు చేయువారి ఉదాహరణలు రెండు రకాలుగా ఉండును. ఒకటి వాబిల్ అనగా ఎడతెరపు లేకుండా ధారళంగా కురిసే వర్షం. రెండవది తల్ అనగా తేలికపాటి వర్షపు చుక్కలు ఒక విధముగా చెప్పదలచినచో మంచును పోలి ఉండును. ఎక్కువ సంపాధనల గలవారు ధార్మిక అవసరాల కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయుదురు. లేదా చేస్తుంటారు. కాని పెదవారు మాత్రం సంపన్నులు దైవ మార్గంలో అధికముగా ఖర్చు చేస్తూ ముందుకు వెళ్ళుచున్నారు, ధనవంతులు పెద్ద మొత్తంలో దైవ మార్గంలో ఖర్చు చేస్తూ అల్లాహ్ తాలా ప్రీతిని పోందుచున్నారు, అతని సాన్నిహిత్యాన్ని పొందుతున్నారు, లేదా పొందుటకు ప్రయత్నిస్తున్నారు. కాని నా వద్ద తక్కువ ధనము ఉన్నది, నేను ఏ విధముగా వారికి సమపాటిని అవుతాను అని ఆలోచించవచ్చును. కాని అల్లాహ్ తాలా మాత్రం ఈ విధముగా సమాధానం

ఇస్తున్నాడు. ఏ విధముగానైతే సారవంతమైన నెలకు తెలిక పాటి వర్షంగాని మంచు గాని ప్రయోజనంను చేకూర్చుతుందో అదే విధముగా అధిక సంపాదన లేని వారు కొద్దిమొత్తంలో ఖర్చు చేసిన కూడ వారి త్యాగం తిల్ స్థాయిని చేరుకుంటుంది. ఫలితముగా చిన్న మొత్తంలో త్యాగం చేసిన కూడ ఫలిత రీత్య ఎలాంటి తక్కువ ప్రభావం చూపదు. త్యాగాల ప్రతిఫలములను అల్లాహ్ తాలాయే అనుగ్రహించును. ప్రతి పనికి అల్లాహ్ తాలాయే ఫలములను అందించును. అలాంటప్పుడు అల్లాహ్ తాలా మీ సంకల్పాలను, మీ స్థితిగతులను అర్థం చేసుకుంటాడు. అందుకే మీరు చిన్న మొత్తంలో ఖర్చుచేసిన కూడ అంతకు ఎన్నో రెట్లు అధికముగా ప్రతిఫలములను అందిస్తుంటాడు.

ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు: ఈ రోజు ఒక దిర్హము ఒక లక్ష దిర్హములపై ఆధిక్యతను ప్రదర్శించినది. ఓ రసూలుల్లాహ్ (స) అలా ఎలాగా? అని అనుచరులు అడిగారు. అందుకు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు. ఒక వ్యక్తి వద్ద రెండు దిర్హములు మాత్రమే ఉన్నవి. అతడు వాటిలో నుండి ఒక దిర్హమును దైవ మార్గంలో ఇచ్చాడు. మరొక వ్యక్తి వద్ద లెక్కించలేనంత ధనము, ఆస్తులు ఉన్నాయి. అతడు అందులో నుండి ఒక లక్ష దిర్హములను దైవ మార్గంలో చెల్లించాడు. (సునన్ నిసాయి, కితాబుజ్జకాత్, బాబ్ జహదుల్ మఖూల్, హదీస్ 2528).

అతని ఒక లక్ష దిర్హముల త్యాగం అతని వద్ద ఉన్నటు వంటి సంపద రీత్య చాలా తక్కువ. కావున అల్లాహ్ తాలా సంకల్పాలకు అనుగుణముగా ప్రతిఫలమును అనుగ్రహిస్తాడు. పైగా ఆయా స్థితులకు అనుగుణముగా అమలు చేయు వాటి ప్రకారం ప్రతిఫలముఅను అందించును. పేదవారిని కూడ సంతృప్తి పర్చాడు. మీరు చేయునట్టి కొద్దిపాటి త్యాగం వృధా అవుతుందని భాదపడకుము. ఆ కొద్దిపాటి త్యాగం కూడ మీ విశ్వాసాన్ని పటిష్టం చేయడమే గాకుండా జమాఅత్‌ను కూడ బలోపేతం చేయుటకు దోహదపడుతుంది. మొత్తానికి అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఒక ఉత్సాహంతో చేయబడిన త్యాగం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాన్ని ఆకర్షిస్తుంది.

మన ప్రతీ పనిని అల్లాహ్ తాలా పరిశీలనదృష్టితో చూస్తాడు. కావున మనం ఎప్పుడు ఏ పని చేసినా కూడ అతని ప్రీతిని పొందడం కోసమే చేయాలనే ఆలోచనను ఎల్లప్పుడు కల్గియుండాలి. ఇలాంటి ఆలోచనలను మనం కల్గియున్నప్పుడే మానవుడు అల్లాహ్ తాలా అనుగ్రహాలకు నిజమైన వారసుడు కాగలడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో హుజూర్ (అ)ను విశ్వసించిన వారిలో అధికులు పేదవారే. అయినా కూడ వారు త్యాగాలలో ఏ స్థాయికి చేరుకున్నారనగా ఒక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని ప్రశంసిస్తూ ఇలా తెలిపారు: " మన జమాఅత్‌లో చేరిన వందాలది ప్రజల శరీరంపై సరిగా ధరించడానికి దుస్తువులు కూడ లేకపోవడాన్ని నేను చూస్తున్నాను. కష్టముగా ఒక చొక్క ఒక పైజామా కూడ వారి వద్ద లేవు. వారికి ఎలాంటి ఆస్తులు లేవు. కాని వారిలో ఉన్నంటు వంటి అమితమైన స్వచ్ఛత, సంకల్పం, ప్రేమాభిమానాలను చూసినచో ఆశ్చర్యం కల్గుతుంది, విచిత్రం అనిపిస్తుంది. సందర్భానుసారం వారు ప్రదర్శిస్తుంటారు. లేదా వారి ముఖములో ఆయా చిహ్నాలు కనిపిస్తుంటాయి. వారు తమవిశ్వాసంలో ఎంతో పటిష్టతను, నమ్మకాన్ని, స్వచ్ఛతను, నిలకడను కల్గినటు వంటి స్వచ్ఛత స్వాభిమానాలు గలవారు. ఒకవేళ ఆ సంపన్నులకు, ప్రాపంచిక అభిరుచులకు రుచి మరిగినవారికి వీటి మాధుర్యం తెలిసినచో వారు ఈ మాధుర్యం కోసం సర్వం సమర్పించుకొనుటకు సిద్దమవుతారు."

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 306-307)

మరొక చోట హుజూర్ (అ) ఇలా తెల్పుచున్నారు: "ఈ జమాఅత్ స్వచ్ఛత, స్వాభిమానంలో చాలా ప్రగతి సాధించడాన్ని నేను చూస్తున్నాను. అప్పుడప్పుడు జమాఅత్ స్వచ్ఛత, స్వాభిమానాల, విశ్వాసల ఉత్సాహంను చూసినచో ఆశ్చర్యమేస్తుంది. చివరికి శత్రువులు కూడ ఆశ్చపోతున్నారు. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 334)

కావున స్వచ్ఛత, అభిమానంలో అభివృద్ధి సాధిస్తూ మరియు అసాధారణమైన విశ్వాస ఉత్సాహంను కల్గియుండుటను ప్రదర్శించడాన్ని నేడు కూడ మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్ సభ్యులలో చూస్తున్నాము. స్వచ్ఛత స్వాభిమానంలో నూతన అహ్మదీయులు కూడ ఆ స్థాయికి చేరుకున్నారు. వారికి శిక్షణ ఇచ్చి కొద్ది రోజులే అవుతున్నా కూడ ఇంత తక్కువ సమయంలోనే అంత గొప్ప స్థాయికి చేరుకోవడాన్ని చూసినచో ఆశ్చర్యమేస్తుంది. అదే విధముగా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన శిష్యుని పట్ల ఉన్నటు వంటి అభిమానం, ఖిలాఫత్ పట్ల ఉన్నటు వంటి స్వచ్ఛత విధేయతల ప్రామాణికంలను చూసినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా వారిని ఇంతగా మార్చిన అంశం ఏమిటి? అని శత్రువులే ఆశ్చర్యపోతున్నారు. ఖచ్చితముగా వారిపై అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం ఉన్నది. వారి సద్భావ స్వభావం మరియు వారి సౌభాగ్య సిద్ధిని చూసి అల్లాహ్ తాలా వారిపై అనుగ్రహించాడు.

ఇలాంటి ఉత్తములు, పుణ్య స్వభావం గలవారు, బైఅత్ హక్కును చెల్లించుటకు, మరియు వర్తమాన ఖలీఫాపట్ల విధేయతను ప్రదర్శించు విధానాలు ఆయ ఆప్రజల మాటలు మరియు ఆచరణల ద్వార బహిర్గతమవుతున్నాయి.

నేడు ప్రపంచం ధనము వెనుక పరుగెడుతుండగా వీరు మాత్రం ధన త్యాగంలో ఒకరి కంటే మరొకరు ముందుండటం కొరకు ప్రయత్నిస్తున్నారు. తద్వారా అల్లాహ్ తాలా ప్రీతిని పొందవచ్చునని భావించారు. ఎందుకనగా అల్లాహ్ తాలా ప్రీతిని పొందడానికి దైవ మార్గంలో ఖర్చు చేయడమే ఒక మార్గమనే వాస్తవాన్ని వారు గ్రహించారు. అలాంటప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా అల్లాహ్ తాలా వాగ్దానాల మేరకు స్థాపించబడిన ఈ జమాఅత్ నేడు బలహీనమవుతుందని ఎవరు అనగలరు?.

ఈ జమాఅత్ పెరగడం కోసం, వ్యాపించడం కోసం, ఫలములను అందించడం కోసమే స్థాపించబడింది. శత్రువులు ఏ పన్నాగం కూడ ఈ జమాఅత్‌ను ఏమి చేయలేదు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ జమాఅత్ ఫలిస్తుంది, వ్యాపిస్తుంది.

ఆర్థిక త్యాగాల ప్రస్తావన చేయబడుతుంది. కావున దీనిని ఆధారము చేసుకొని ప్రజలు ఏ విధముగా త్యాగాలు చేస్తూ తమ విశ్వాసాలను, నమ్మకాలను వ్యక్తపర్చుతున్నారు? అందుకు అల్లాహ్ తాలా కూడ వారి విశ్వాసాన్ని ఎలా పటిష్టం చేస్తున్నాడో తెలియజేయు కొన్ని సంఘటనలను మీ ముందు ప్రస్తావించెదను.

సేరలేవన్ ఆఫ్రీకాకు చెందిన ఒక దేశం. ఆ దేశంలో కూడ సుదూర ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తిని గూర్చి అక్కడి ప్రాంతీయమిష్నరి గారు ఈ విధముగా తెలియజేశారు. మాసపు చివరి రోజులలో మిష్నరి గారు సందర్శనకు వెళ్ళారు. అక్కడ ఒక జమాఅత్ సభ్యునికి వఖ్ఫేజదీద్ చందా ప్రాధాన్యతను గూర్చి వివరించారు. ఆ సమయంలో వారందరు మస్జిద్‌లో ఉన్నారు. వారికి వివరిస్తుండగా మస్జిద్ ఇమాం షేక్ ఉస్మాన్ గారు చందా కోసం జమా చేసిన నగదును చందాకు చెల్లించారు. ఆపై ఇలా అన్నారు. మేము మా వాగ్ధానాన్ని పూర్తి చేయలేక పోతున్నాము. కాని మా లక్ష్యాన్ని చేరుకోవాలనే పట్టుదల మాకు ఉన్నదని కూడ వారు అన్నారు. ఆ రోజులలో వారికి ఎలాంటి ఆధాయ మార్గాలు లేకుండెను. మొత్తానికి వారు మౌల్వీ గారిని దుఆలు చేయమని కోరుకున్నారు. ఆ తరువాత ఆ ప్రాంతీయ మిష్నరీ ఇలా తెలియజేశాడు. వెంటనే నేను దుఆ చేయించాను. అందరు గట్టిగా ఆమీన్ అని అన్నారు. ఆ తరువాత నేను మోటర్ సైకిల్‌పై కూర్చొని తిరిగి మిషన్ హౌజ్‌కు బయలు దేరాను. మరల వారు ఇలా తెలిపారు. ఇంకా నేను మిషన్ హౌజ్‌కు చేరుకోక ముందే ఆ ఇమాం గారి ఫోన్ వచ్చింది. వారు ఫోన్‌లో మిమ్ములను కలవడానికి మిషన్ హౌజ్‌కు వస్తున్నాను అని అన్నారు. ఇప్పుడే నేను అక్కడి నుండి వస్తున్నాను. ఇంతలోనే అతడు ఫోన్ చేశాడు, కలవడానికి వస్తున్నాను అని అంటున్నాడు ఏమిటి? అని నేను ఆశ్చర్యపోయాను. మొత్తానికి ఆ లోకల్ ఇమాం నా వద్దకు చేరుకొని ఇలా అన్నాడు. మన దుఆ చాలా ప్రభావాన్ని చూపించింది. దుఆ చేసిన కొద్ది సమయానికే మా బంధువు ఒకరు వచ్చారు. అతడు తన జేబులో నుండి లక్ష లేవన్‌లు తీసి నాకు ఇచ్చాడు. తనకున్న ఒక సమస్య కోసం దుఆ చేయమని అన్నాడు. ఈ దృశ్యాన్ని చూసి నేను అక్కడే అల్లాహ్ అక్బర్ నినాదాలను గట్టిగా వేయసాగాను. అందుకు అతడు నీకు ఏమైంది? అని ఆశ్చర్యపోయాడు. అప్పుడు నేను అతనికి వివరముగా తెలియజేశాను. మా వఖ్ఫే జదీద్ సంవత్సరం పూర్తి అవుతుంది. మేము చేసిన వాగ్ధానంలో కొంత నగదు తక్కువ పడింది. ఇప్పుడే మేము దుఆ చేసి ఇక్కడి నుండి బయలుదేరాము. అంతలోనే అల్లాహ్ తాలా నిన్ను పంపించాడు. ఆ నగదును నాకు ఇప్పించాడు. అలా ఆ ఇమాం షేక్ ఉస్మాన్ గారు ఒక లక్ష లేవన్ నగదును వెంటనే వఖ్ఫేజదీద్ చందాలో చెల్లించాడు. ఆఫ్రీకా దృష్ట్యా ఆ నగదు చాలా పెద్ద మొత్తం. కాని ఇంగ్లాండ్ దృష్టిలో అది చిన్న మొత్తము. ఒకవేళ ఆ నగదును మార్చినచో 6500ల పౌండ్లు అవుతాయి. కాని ఇది వారి చాలా పెద్ద త్యాగం. అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందునది. ఇది వారి స్వచ్ఛత. తనకు కూడ అవసరం ఉండవచ్చును. కాని అతనికి వచ్చిన నగదులో నుండి తన వద్ద ఏమియును దాచుకోలేదు. అతడు వెంటనే వచ్చి జమా చేశాడు. ఇక్కడే ఒక దిర్హము ఒక లక్ష దిర్హములపై ఆధిక్యతను ప్రదర్శించును అనే సామేత వర్తిస్తుంది.

ఖచ్చితముగా అల్లాహ్ తాలా వారిపై తన ప్రేమను కురిపించి ఉండవచ్చును. ఇలాంటి త్యాగాల ప్రామాణికాలు కేవలం ఒక చోటనే గాకుండా, కేవలం పురుషులలోనే గాకుండా మహిళలో కూడ కనిపిస్తుంటాయి.

చాడా అనే ఒక దేశం ఉన్నది. ఈ దేశంలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గొప్ప గొప్ప స్వచ్ఛమైన అహ్మదీయులు ఉన్నారు. ఈ చాడా దేశంలో ఉన్న జమాఅత్ సభ్యులందరు నూతన అహ్మదీయులే. అక్కడి ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: ఉమ్మేహానీ అనే ఒక మహిళ వఖ్ఫే జదీద్ కోసం 70వేల ఫ్రాంక్‌లను వాగ్దానం చేశారు. కాని సర్దుబాటు చేయలేక పోయారు. వారి వద్ద ఒక ఒంటె ఉన్నది. ఆ ఒంటెను ఒక లక్ష డెబ్బై వేల ఫ్రాంక్‌లకు విక్రయించి , తన వాగ్దానం మేరకు వఖ్ఫే జదీద్ చందాగా చెల్లించారు. ఆ తరువాత మిగిలిన నగదును కూడ తన వద్ద దాచుకోకుండా మిగిలిన చందాలను కూడ చెల్లించారు.

అదే విధముగా టోగో అనే ఒక దేశం ఉన్నది. ఆదేశంలో ఇబ్రాహీం అనే ఒక మిత్రుడు గలడు. ప్రజల పశువులను మేపుతుంటాడు. మేకలను మొ॥ వాటిని కాస్తుంటారు. వచ్చిన కూలి డబ్బుతోనే ఇతరుల కంటే ఎక్కువగా చందా చెల్లించుటకు ప్రయత్నిస్తుంటారు. ఆ దేశంలో కూడ వారు వాగ్దానం చేశారు. కాని సమయానికి చెల్లించలేకపోయారు. దగ్గరిలోనే నది ఉన్నది. ఆ నది నుండి ప్రజలు ఇసుకను తీసుకవెళ్ళుతుంటారు. కావున వారు ట్రక్కులో ఇసుకను నింపు పనిని రెండు రాత్రులు చేసి వచ్చిన నగదుతో వఖ్ఫే జదీద్ చందా చెల్లించారు. ఎందుకు అంతగా శ్రమించారు. అలా శ్రమించగా వచ్చిన నగదును కూడ తన కోసం దాచుకోకుండా వారు వఖ్ఫే జదీద్ చందా కోసం చెల్లించారు. అల్లాహ్ తాలా ప్రీతిని పొందే విధానం నేడు వారికి అర్థమైనది.

కేవలం పురుషులు, స్త్రీలు, పెద్ద వయస్సువారే కాదు. యుక్త వయస్సులోకి అడుగుపెట్టే బాలబాలికలు కూడ ఈ విధముగానే ఉన్నారు.

అమెరికాకు చెందిన బెలిజ్ సెంట్రల్‌కు చెందిన ఘటన. ఇక్కడి నుండి వేలాది కిలోమీటర్ల దూరం. అక్కడకి ఎన్నడు కూడ వర్తమాన ఖలీఫా వెళ్ళలేదు. అందరు నూతన అహ్మదీయులే. కాని అందరి ఆలోచనలు ఒకే విధముగా ఉన్నాయి.

ఆఫ్రికా వారి ఆలోచనలు, అమెరికా వారి ఆలోచనలు, ద్వీపాలకు చెందిన, ఆసియా దేశాలకు చెందిన వారి ఆలోచనలు ఒకే విధముగా ఉన్నాయి. ఈ విప్లవాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సృష్టించారు. ఆ ఘటన ఈ విధముగా చోటు చేసుకున్నది. ఒక 14 సంవత్సరాల బాలుడు తహ్‌రీకే జదీద్ చందాను చెల్లించాడు. అతనిని గూర్చి నేను ప్రస్తావించాను. అందుకు జమాఅత్ సభ్యులు అతనిని ప్రశంసించారు. కెనడా నుండి ఒకరు ఆ బాలుడికి 200ల రూపాయల డాలర్లను నీవు త్యాగం చేసినందుకు మా తరుపున ఇది నీకు బహుమానం అని పంపారు. ఇప్పుడు ఆబాలుడి స్థితిని చూడండి. 14వ సంవత్సరంలో అడుగు పెడుతున్నాడు. ఇక్కడి వారైతే వెంటనే ఆట సామాగ్రిని కొనాలని ఆలోచిస్తుంటారు. ఆ బాలుడు ఇలా అన్నాడు. నేను సోషల్ సెక్యూరిటి కార్డును చేయించుకోవాలి. అందుకోసం నాకు 30 డాలర్లు సరిపోతాయి. కావున ఆ 30 డాలర్లను తన వద్ద ఉంచుకొని మిగిలిన 170 డాలర్లను చందాగా చెల్లించాడు. పేద కుటుంబానికి చెందిన బాలుడు. ఎవరో ఒకరు ఈ డబ్బును నీవు నీ కోసం దాచుకో, నీ అవసరాల కోసం ఖర్చు పెట్టుకో అని సలహా ఇచ్చారు. అయినా కూడ ఆ బాలుడు వారి సలహాలను ప్రక్కన పెట్టి మిగిలిన మొత్తం నగదును చందాగా చెల్లించాడు. ఆ బాలుడి పేరు దానియాల్. ధర్మంనకు ప్రాపంచికంపై ప్రాధాన్యత నివ్వడం అంటే ఇది. ఈ ఆలోచనలే ఎల్లప్పుడు ఆ బాలుడికి ఉండునట్లు అల్లాహ్ చూడుగాకా!. ఈ ప్రాపంచిక పరిసర ప్రభావాల నుండి అల్లాహ్ తాలా ఆ బాలుడిని కాపాడును గాకా!.

మరల జమీకా అనే మరొక దేశం గలదు. ఇక్కడ కూడ ఒక యువకుడిని గూర్చిన ప్రస్తావన జరుగుతుంది. ఆ యువకుడి పేరు యాసిన్ సాహెబ్. చాలా కాలం నుండి ఉపాదిలేకుండా ఉన్నారు. వీధులలో చిన్న చిన్న వస్తువులు, చాక్లెట్, బిస్కేట్‌లను అమ్ముకొని జీవితం గడిపేవారు. ఆ పరిస్థితులలో కూడ వారికి చందా చెల్లించాలనే చింతన కల్గి ఉండేది. వఖ్ఫే జదీద్ చందాకోసం నేను వాగ్దానం చేశాను. సంవత్సరం ముగింపుకు వచ్చింది. కాని నా వద్ద ఏమియులేదు అనే చింతన అతనిలో కల్గింది. చివరికి వారు డిసంబర్‌కు చెందిన చివరి రోజులలోని ఒక రాత్రి మిష్నరి వద్దకు వచ్చి ఇలా అన్నారు. ఈ రోజు నాకు 400ల జమీకన్ డాలర్లు వచ్చాయి. అందులో నుండి 50% ను అనగా 200 డాలర్లను తీసి నేను మీకు వఖ్ఫే జదీద్ చందాగా చెల్లిస్తున్నాను అని అన్నారు.

మరొక పేద దేశం. అహ్మదీయుని స్వచ్ఛత, విధేయత, దేవుని ప్రీతిని పొందాలని, అతని అభిమానంను సాధించాలనే అసాధారణమైన ఉత్సాహంను చూడండి. వీరు నిరక్షరాసులని ప్రజలు అంటారు. వీరు పేదవారైన చదువుకున్న వారి కంటే ఎక్కువ ధార్మిక అవగాహనను కల్గియున్నారు. మనస్సు రీత్య ధనవంతులు.

గనీకనాకరీకి చెందిన దేశం. ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఇలా వ్రాసారు: వఖ్ఫే జదీద్ యొక్క ఆర్థిక సంవత్సరపు చివరి పది రోజులలో వఖ్ఫే జదీద్ ప్రాధాన్యత, శుభములను గూర్చి జుమా ప్రసంగాన్ని ఇవ్వడం జరిగింది. నేను ఇచ్చినటు వంటి అనేక జుమా ప్రసంగాల నుండి కొన్ని కొన్ని ఆంశ:ఆలను చదివి వినిపించారు. జమాఅత్ సభ్యులకు ఆర్థిక త్యాగాలను గూర్చి శ్రద్ధను కల్పించారు. మరల ఇలా తెలిపారు. జుమా ప్రసంగం చివరిలో ఒక పేద అయినా చాలా స్వచ్ఛత కల్గిన అహ్మదీ మూసా గారు తమ జేబులో ఉన్నటు వంటి నగదు సుమారు రెండు లక్షల పద్దేనిమిది వేల ఐదు వందల ఫ్రాంక్‌లను తీసి వఖ్ఫే జదీద్ చందాలుగా చెల్లించారు. నేను వారితో మీరు ఇంత పెద్ద నగదును చెల్లించారు, గత సంవత్సరం కూడ పెద్ద మొత్తంలో నగదును చెల్లించారు కదా! అని వివరణ అడుగగా, వారు ఇలా తెలిపారు. నా మనస్సులో ఖలీఫతుల్ మసీహ్ గారి మాటలు మేకు వలే నాటుక పోయాయి. అదేమనగా ఒక మనస్సులో రెండు ప్రేమలు ఏకం కాలేవు. దాసుడు దేవుడిని ప్రేమించాలి లేదా ధనముతో. కావున నాకు అవకాశం లభించిన ప్రతీ సారి ఆచరణ రూపకంగా కూడ దేవుని పట్ల ఉన్నటు వంటి ప్రేమను వ్యక్తపర్చుటకు ప్రయత్నిస్తుంటాను. ఆ తరువాత ఇలా అన్నారు. ఇంట్లో ఉన్నటు వంటి సామాగ్రి మొత్తాన్ని తీసుకవచ్చి దైవ మార్గంలో ఖర్చు చేయడానికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అనుహు లాంటి విశ్వాసం నాది కాదు. కాని జేబులో ఉన్నటు వంటి మొత్తం నగదును దైవ మార్గంలో ఖర్చుచేయుటకు ప్రయత్నిస్తాను. అల్లాహ్ తాలా నాకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు లాంటి విశ్వాసంను అనుగ్రహించాలని నేను దుఆలు కూడ చేస్తున్నాను. మరల ఇలా అన్నారు. రెండవ కారణం ఏమిటనగా, నేను ఆర్థికపరమైన త్యాగాలను చేయడం ప్రారంభించిన నాటి నుండి అల్లాహ్ తాలా నాకు విశ్వాసపు ధనమును అనుగ్రహిస్తు వచ్చాడు. నా విశ్వాసం కూడ పెరుగుతుంది. నాలో ఒక అసాధారణమైన మార్పును నేను గ్రహిస్తున్నాను. ఇది వారి ఆలోచనలు. చదువుకున్న అనేకులకు కూడ ఈ అవగాహన లేదు.

విశ్వాసంలో ప్రగతి సాదించుటకు అల్లాహ్ తాలా ఎలాంటి సామాగ్రిని ఏర్పాటు చేశాడో చూడండి. ఈ విషయాన్ని తెల్పు ఒక కథనము కూడ గలదు.

గని కనాకరి అనే ఒక దేశం ఉన్నది. అక్కడి ఒక స్వచ్ఛమైన సంపన్నుడైన అహ్మదిల్ హసన్ అనే మిత్రుడు వ్యాపారం చేసేవారు. వారు ఇలా తెలిపారు. నేను చందా డబ్బును ఒక కవర్‌లో పెట్టి నా టెబుల్ మీద పెట్టాను. వ్యాపారం పనిలో నిమగ్నమై ఆ డబ్బును మిషన్ హౌజ్‌కు పంపించలేక పోయాను. ఒక్కసారిగా ఆ విషయం గుర్తుకు వచ్చింది. మరల ఇలా తెలిపారు. నేను ఆ డబ్బును నా డ్రైవర్‌కు ఇచ్చి ఆ నగదును చందాగా చెల్లించుటకు మిషన్ హౌజ్‌కు వెళ్ళమని పంపాను. ఆపై నేను పనిమీద బయటికి వెళ్ళాను. అలా వారు బయట ఉండగానే వారి పొరుగు వారి కార్యాలయానికి మంటలు అంటుకొని కార్యాలయం మొత్తం కాలి బుడిద అయింది. మరల ఇలా తెలిపారు. మీ ఆఫీస్‌కు కూడ మంటలు అంటుకున్నాయి. మీరు వెంటనే అక్కడి చేరుకోండి అని నాకు ఫోన్‌లు వస్తున్నాయి. మరల ఇలా తెలిపారు: నేను దేవుని మార్గంలో త్యాగం చేసేవాడిని, ఇలా ఏలా సాధ్యమవుతుంది? అనే ఆలోచనలు నా మనస్సులో కలిగాయి. మరల ఇలా తెలిపారు. దేవుని సంకేతాన్ని చూడండి. అల్లాహ్ తాలా ఏ విధముగా కాపాడినదో చూడండి. ప్రక్కన ఉన్నటు వంటి ఆఫీస్‌ను అంటుకొనియే గోడ ఉన్నప్పటికి కూడ నా ఆఫీసు పూర్తి సురక్షితముగా ఉన్నది. ఆ ఆఫీస్‌లో ఆ సమయంలో కంపేనికి చెందిన చాలా పెద్ద నగదు కూడ ఉన్నది. ఆ పొరుగు వ్యక్తి ఆఫీసును అంటిపెట్టుకొని ఉన్నటు వంటి ఇద్దరు ఆఫీసులు కూడ కాలిబుడిదై పోయాయి. కాని నా ఆఫీసు మాత్రం సురక్షితముగా ఉన్నది. ఇది ఖచ్చితముగా చందా శుభముల వలనే కాపాడబడిందని నాకు నమ్మకం కల్గింది. పొరుగు వారికి విజ్ఞానం ఉన్నది. చదువులేని వారు కాదు. మరల ఇలా తెలిపారు. ఆ తరువాత నా ఆలోచనలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆ దైవవాణి వైపు మళ్ళింది. అనగా ఈ మంట నీ బానిసయే గాకుండా నీ శిష్యుల శిష్యులకు కూడ బానిసయే. మొత్తానికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక తక్కువ స్థాయి శిష్యుడిని నష్టం నుండి కాపాడినాడు.

మరొక ఘటన గలదు. గేంబియా అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: ఒక ప్రాంతానికి చెందిన జమాఅత్‌లో ఉన్నటు వంటి మన మోఅల్లిమ్ గారు ఈ

విధముగా వ్రాసారు: మన జమాఅత్‌కు చెందిన ఒక మిత్రులు సొంబూబా గారు గత సంవత్సరం వఖ్ఫేజదీద్‌ను గూర్చిన నా జుమా ప్రసంగంను మరియు నూతన ఆర్థిక సంవత్సరమును గూర్చి ప్రకటించినప్పుడు వారు 500ల డెలాసీలను చెల్లించారు. ఆపై ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా వారిని ఎంతగా అనుగ్రహించారనగా, ఆ సంవత్సరం వారి పంట రెట్టింపు వచ్చింది. కావున వారు 500ల డెలాసీల వాగ్దానాన్ని కాకుండా 1000 డెలాసీలను చెందాగా చెల్లించారు. మరల వారు ఇలా తెలిపారు. వారి భూమిలో పండిన పంటకు 10 సజ్జల కట్టలను జకాత్‌గా చెల్లించారు. ఈ సంవత్సరం వచ్చిన పంట దిగుబడికి ఏకంగా 50 సజ్జల కట్టలను జకాత్‌గా చెల్లించారు. అదే విధముగా పెసలుపంటపై కూడ సుమారు 10 బస్తాల జకాత్ చెల్లించారు. మరల వారు ఇలా తెలిపారు: క్రమం తప్పకుండా చందాను చెల్లించు అహ్మదీయుల పంటలు ఇతరుల కంటే చాలా బాగుగా దిగుబడి వచ్చాయి. అహ్మదీయేతరులు కూడ ఈ విషయాన్ని ప్రస్తావించుతారు. అనగా అహ్మదియ్య జమాఅత్‌లో ఏదో ప్రత్యేకత ఉన్నది. జమాఅత్ సభ్యులు ఎప్పుడు అల్లాహ్ మార్గంలో ఖర్చుచేసిన కూడ వారి పంటలో దిగుబడి అధికముగా వస్తుంది.

ఇది కేవలం ఆఫ్రికా దేశాలకు చెందిన ఘటనయే కాదు. లేక పేద దేశాలకు చెందిన నూతన అహ్మదీయులఘటనలే కాదు. సంపన్న దేశాలలో ఎవరికైతే విశ్వాసంను పొందు భాగ్యము లభించినదో వారుకూడ త్యాగాల స్ఫూర్తిని నెలకొలిపారు.

జర్మనీ ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: రోహిడర్జ్ హాయిమ్‌కు చెందిన ఒక జమాఅత్ సభ్యులకు చందా ప్రాధాన్యతను గూర్చి తెల్పుచు, చందాను పెంచండి, లోటును పూర్తి చేయండి అని వారికి తెల్పినప్పుడు అక్కడి సదర్ గారి శ్రీమతి వారు కూడ జర్మనీ అహ్మదీయురాలే. పైగా చాలా స్వచ్ఛత గలవారు. వారితో మీ జమాఅత్ చందా బడ్జెట్ పెరగాలని, మీ సభ్యులు కూడ ఉత్తమ చందా దారులలో పరిగణించబడాలనేది మా కోరిక అని అన్నప్పుడు ఆ జర్మనీ మహిళ నూతన అహ్మదీయురాలే అయినప్పటికి, అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు ఆలస్యమైనదని భావించి 19వేల యూరోలను చందాగా చెల్లించారు. ఆపై వారు ఇలా అన్నారు. ఈ నగదును నేను కారు కొనుగోలు చేయడం కోసం దాచుకున్నాను. కాని నా మనస్సులో ఎంతటి ఉత్సాహం కల్గినదనగా, మా జమాఅత్ పేరు వర్తమాన ఖలీఫా గారి నోటి వెంట వెలువడాలనే ఆకాంక్షతో మరియు అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారిలో చేరాలనే ఉద్దేశంతో చెల్లిస్తున్నాను.

మరల జర్మనీకి చెందిన మరొక విద్యార్థి. అతడు కూడ 500 యూరోల చందాను వాగ్దానం చేశాడు. అందుకు వారి తల్లిదండ్రులు నీవు ఈ 500 యూరోలను ఏ విధముగా చెల్లిస్తావు? అని అడిగారు. అందుకు ఆ బాలుడు ఏదో ఒక విధముగా చెల్లిస్తాను అని సమాధానం ఇచ్చాడు. మరల ఇలా తెలిపాడు. అందుకు సమాధానం అల్లాహ్ తాలా నుండి వెంటనే లభించింది. ఒక వారం రోజులలోనే యునివర్సిటీ నుండి నాకు ఫోన్ వచ్చింది. అందులో వారు మేము 40 మంది విద్యార్థులకు యునివర్సిటీ నుండి స్కాలర్ షిఫ్ ఇవ్వడం కోసం ఎన్నుకున్నాము. అందులో నీ పేరు కూడ ఉన్నది. కావున నీ అకౌంట్‌కు సంబంధించిన వివరాలు పంపించుము తద్వారా మేము నీకు 1000 యూరోలను స్కాలర్ షిప్‌గా పంపిస్తాము అని అన్నాడు. మరల ఇలా తెలిపాడు. అల్లాహ్ తాలా నా వాగ్దానానికి రెట్టింపు అనుగ్రహించాడు.

మరల యూకేకు చెందిన ఉదాహరణలు కూడ గలవు: బాలం జమాఅత్‌కు చెందిన సదర్ గారు ఇలా తెలిపారు. వఖ్ఫేజదీద్ టార్గేట్ పూర్తి చేయడానికి కొంత లోటు ఏర్పడింది. ఎక్కువగా వసూలు చేసిన కూడ తక్కువపడింది. మరల ఇలా తెలిపారు: మరుసటి రోజు ప్రాంతీయ కౌన్సిలర్ నుండి ఒక లేఖ వచ్చింది. అందులో సర్వీస్ చార్జిస్ కోసం చాలా నగదును అడిగారు. ఆ విషయాన్ని గూర్చి నేను ఆలోచించు తుండగానే నాకు వఖ్ఫే జదీద్ వారి నుండి ఒక సందేశం అందినది. ముందుగా నేను వఖ్ఫే జదీద్ చందాను చెల్లించాను. మరుసటి రోజు మరొక సందేశం కౌన్సిలర్ నుండి వచ్చింది. పైగా తప్పును ఒప్పుకున్నారు. మేము మీకు పంపించిన లేటర్ పొరపాటున వచ్చింది. లెక్కలు చూసిన తరువాత మీరు మాకు ఇవ్వవలసినది ఏమియు లేదని తేలింది. పైగా మేము మీకు తిరిగి ఇవ్వవలసి ఉంది. మరల వారు ఇలా తెలిపారు. నేను వఖ్ఫే జదీద్ కోసం చెల్లించిన నగదుకు 10 రెట్లు అధికముగా ఆ నగదు అందినది. ఇలా అల్లాహ్ తాలా కొన్ని సందర్భాలలో విశ్వాసాన్ని పటిష్టం చేయడం కోసం స్వయముగా అతడే తిరిగి ఇచ్చివేస్తాడు.

అదే విధముగా అల్లాహ్ తాలా వెంటనే అనుగ్రహించు ఉదాహరణ మరొకటి కూడ గలదు. భారతదేశానికి చెందినది. ఇన్స్పెక్టర్ గారు ఈ విధముగా తెలిపారు. వఖ్ఫే జదీద్ ఆర్థిక సంవత్సరం చివరి దశలో నేను జమాఅత్ సభ్యులకు శ్రద్ధ కల్పించడానికి యాదగీర్ జమాఅత్‌కు చేరుకున్నాను. ఆ క్రమంలోనే ఒక సభ్యుడిని కలిసి వఖ్ఫే జదీద్ చందాను చెల్లించడం వలన లభించే శుభములను గూర్చి వివరించగా ఆ వ్యక్తి ఇలా అన్నాడు. నా జేబులో కేవలం 1500 రూపాయలు మాత్రమే ఉన్నవి. ఇవి కూడ మరొక వ్యక్తికి చెల్లించడం కోసం జేబులో పెట్టుకున్నాను. అతనికి తప్పకుండా ఇవ్వవలసి ఉంది. కానీ మీరు వఖ్ఫే జదీద్ చందాను చెల్లించమని సూచిస్తున్నారు. ఇప్పుడు నేను ఏమి చేయాలి? అని ఆలోచిస్తున్నాను. ఒకవేళ నేను ఆ నగదును చందాగా చెల్లించినచో ఆ వ్యక్తికి నేను ఎలా చెల్లించగలను? ఇంత త్వరగా డబ్బులు కూడ సర్దుబాటు కావు. మరల ఇలా తెలిపాడు. మొత్తానికి వారు ముందుగా నేను నా చందాను చెల్లిస్తాను అని చెప్పిఇ 1500ల రూపాయలను చందాగా చెల్లించి ఇంటికి వెళ్ళిపోయారు. మరల ఇలా తెలిపారు: రెండవ రోజు నేను వఖ్ఫేజదీద్ సెక్రటరితో వారి దుకాణం వద్దకు వారిని కలువడానికి వెళ్ళగా, వారు మరల తన జేబులో నుండి డబ్బులు తీసి బయట పెట్టగా, డబ్బుల కుప్పగా కనిపించింది. ఆపై ఇలా అన్నారు. నిన్న నేను చందాను చెల్లించి ఇంటికి తిరిగి చేరుకోగా గతంలో కొందరు వ్యక్తుల నుండి రావలసిన డబ్బును వారు నాకు తిరిగి ఇచ్చుటకు వచ్చారు. అలా కొన్ని వేల రూపాయలు ఈ రోజు నా వద్ద ఉన్నవి. ఇలా అల్లాహ్ తాలా కూడ శుభములను అనుగ్రహిస్తాడు.

మరల సంపన్నుల విషయానికి వచ్చినచో నిజానికి ప్రాపంచిక పరంగా వారు అంతగొప్ప సంపన్నులు కాకున్నకూడ జమాఅత్ పరంగా సంపన్నులే. కెరళాయికి చెందిన ఒక మిత్రుడు 10 లక్షల రూపాయల చందాను వ్రాయించాడు. వారి శ్రీమతి క్రైస్తవం నుండి అహ్మదియ్యత్‌ను స్వీకరించినది. దుఆలు మరియు నమాజ్‌లో చాలా ఆసక్తి గలవారు. చాలా స్వచ్ఛత గలవారు. వసియ్యత్ కూడ చేశారు. భార్యభర్తలు ఇరువురు వసియ్యత్ చేశారు. మేము వారి ఇంటికి వెళ్ళగా వారి శ్రీమతి 5లక్షల రూపాయల చెక్కు వ్రాసి ఇచ్చింది. అందుకు మన ఇన్స్పెక్టర్ గారు మీరు భర్తగారు ముందుగానే 10 లక్షల చందాను చెల్లించారు, మరల మీరు 5 లక్షల చందాను చెల్లిస్తున్నారా? అని అడుగగా, వారు ఇలా సమాధానం ఇచ్చారు. మాకు లభించిన ఈ సంపదంతయు చందాల ఫలితమే. అందుకే పదే పదే చందా ఇవ్వాలని నా మనస్సు తహతహలాడుతుంది. చందా శుభముల వలనే మా వ్యాపారం లాభధాయకంగా నడుస్తుంది. అందుకే మేము చందా చెల్లించుటకు వెనకాడము.

మరల మాలికి చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: " కాయి " నగరంలో మేము జమాఅత్ రేడియోలో ఆర్థిక త్యాగం మరియు వఖ్ఫేజదీద్ ప్రాధాన్యతను గూర్చి, దాని లక్ష్యాన్ని గూర్చిన అంశంపై కార్యక్రమము చేపట్టాము. మరల ఇలా అన్నారు. ఆ తరువాత మేముజమాఅత్‌ను పర్యటించాము. జమాఅత్ సభ్యులు తమ స్థోమతకు అనుగుణముగా చందాలను చెల్లించారు. ఒక నూతన అహ్మదియ్య మిత్రుడు ఇలా తెలిపాడు. నేను చందాను గూర్చిన ప్రాముఖ్యతను గూర్చి విన్న సమయంలో దైవ మార్గంలో ఖర్చు చేయుటకు నా వద్ద ఎలాంటి నగదు లేకుండెను. కాని నేను కూడ జమాఅత్‌కు ఎంతో కొంత చందాగా చెల్లించాలని, ఇతరుల కంటే వెనుకంజలో ఉండకూడదని పట్టుదలతో ఉన్నాను. మరల ఇలా తెలిపారు. నేను అడివిలోకి వెళ్ళాను. చాలా ఎండు కట్టెలను ప్రోగు చేసి వాటిని కాల్చి బొగ్గులుగా తయారు చేశాను. ఆ తరువాత ఆ బొగ్గులను తీసుకొని గ్రామానికి వచ్చాను. మరల ఆ జమాఅత్ సభ్యుల బృంధం చందా కోసం వచ్చినప్పుడు నేను వారికి 20 కిలోల బొగ్గుల సంచిని చందాగా చెల్లించాను. ఆ పేద మిత్రునితో సాధ్యమయ్యే పనిని వారు చేశారు. మొత్తానికి వారి దృష్టిలో ఆ సంచి విలువ 50వేల ఫ్రాంక్‌లు. నేను కూడ ఆర్థిక త్యాగంలో భాగస్వాముడిని అయ్యాను అనే సంతోషం నాకు కూడ కల్గిందని వారు తెలిపారు.

పోలాండ్ నుండి ఒక మిత్రుడు ఇలా వ్రాసాడు: ఆర్థిక సంవత్సరం చివరిలో మురబ్బి గారు వఖ్ఫే జదీద్ చందాను గూర్చి ప్రోత్సహించారు. మరల వారు ఇలా తెలిపారు. ఆ సమయంలో నా వద్ద కేవలం ఒక 100 జలూతీలు మాత్రమే ఉన్నాయి. ఇది పోలీస్ కరెన్సీ. మరల ఇలా తెలిపారు: ఆ రోజు 26 వ తేది జల్సా సాలానా ఖాదియాన్ కూడ కొనసాగుచున్నది. నా ప్రసంగాన్ని కూడ వారు విన్నారు. వారి మొబైల్ ప్యాకేజ్ గడువు కూడ ముగుస్తున్నది. ప్రసంగాన్ని ఎలా వినాలి? మరల ఇలా తెలిపారు: ఆ ప్రసంగాన్ని తప్పకుండా వినాలని నా మనస్సు కోరుతుంది. మొత్తానికి నేను 20 జలోతిల ప్యాకేజ్ రిచార్జ్ చేయించుకున్నాను. ఒక్కొక్కరికి 28 జులోతిల ప్రకారం నేను నా మరియు నా కుమారుడి, నా భార్య పేరున చందాలను చెల్లించాను. మిగిలిన రోజులలో ఏమి ఖర్చు చేయకూడదని మేము నిర్ణయించు కున్నాము. ఇంట్లో ఉన్నటు వంటి వస్తువులతోనే మిగిలిన రోజులను గడిపాలని

కూడ నిర్ణయించుకున్నాము. ఇంకా ఎక్కువ ధనము ఉన్నచో మేము ఇంకా ఎక్కువ చందాను చెల్లించెదము అనే ఆకాంక్ష కూడ మాలో ఉన్నది. మరల ఇలా తెలిపారు: మేము దుఆలు చేశాము. అల్లాహ్ తాలా మమ్ములను కరుణించాడు. మరల ఇలా తెలిపారు. డిసంబర్ 28వ తేదిన నేను పని నుండి ఇంటికి తిరిగి వస్తుండగా ఒక మిత్రుడు నాకు కొంత నగదు 12 జులోతీలు ఇవ్వవలసి ఉండగా, అతడు ఇలా అన్నాడు. నాకు గుర్తుకు లేదు, కాని ఇప్పుడు ఆ నగదును తీసుకొనుము అని ఇచ్చాడు. ఇంటికి వచ్చి అకౌంట్‌ను చూసుకోగా, నాకు తెలియని ఎన్నో మార్గాల ద్వారా నా అకౌంట్‌లోకి 1290 జులోతీలు జమా అయ్యాయి. మరల ఇలా తెలిపారు. మూడు సంవత్సరాలుగా నేను పని చేస్తున్న ప్యాక్టరీలో ఆ యజమాని ఎన్నడు కూడ మాకు పెరిగిన డబ్బులు ఇవ్వలేదు. కాని చందా వక్ఫే జదీద్ చందా చెల్లించడం వలన ఆ డబ్బులు నా అకౌంట్‌లోకి వచ్చాయి. మరల ఇలా తెలిపారు. నాకు ఆ విధముగా 13 వందల జులోతీలు లభించాయి. మరల ఇలా తెలిపారు. ఆపై నేను మరో 300ల జులోతీలను చందాగా చెల్లించాను. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా యొక్క మరొక అనుగ్రహం ఈ విధముగా కురిసింది. నా కుమారుడు పని చేసే చోటఅతనికి సంవత్సరంలో అక్టోబర్ లేదా నవంబర్‌లో ఒకసారి మాత్రమే జీతం పెంచుతారు. ఈ సంవత్సరం కూడ అక్టోబర్‌లో ఒకసారి జీతం పెరిగింది. కాని మరల డిసంబర్ 31వ తేదినా కూడ మరల జీతం పెరిగింది. మరల వారు ఇలా తెలిపారు: ఈ విషయం మా విశ్వాసం పటిష్టమవడానికి కారణమైయ్యాయి.

తంజానియా ప్రాంతానికి చెందిన షయానిగాలో ఒక జమాఅత్ ఉన్నది. అక్కడి నూతన అహ్మదీయులు నెమ్మది నెమ్మదిగా ఆర్థిక వ్యవస్థలో ముందుకు వస్తున్నారు. అక్కడి ముఅల్లిమ్ గారు ఈ విధముగా వ్రాసారు: రమజాన్ సాహెబ్ అనే మిత్రుడు గత సంవత్సరమే బైఅత్ చేశాడు. వారు తమ స్థోమతను బట్టి తహ్‌రీకే జదీద్ మరియు వక్ఫే జదీద్ చందాలకు వాగ్దానాలు వ్రాయించారు. ఆర్థిక సంవత్సరం చివరి వరకు తన వాగ్దానానికి రెట్టింపు చందాను చెల్లించారు. మరొక సందర్భములో వారు తమ కుటుంబసభ్యుల పేరుపై జమాఅత్ కొరకు వారు ఉన్నటు వంటి గ్రామానికి చెందిన ఇతరులు ఉండడానికి ఒక ప్లాట్‌ను ఇచ్చారు. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం. కొందరు హస్యముగా వారితో ఇలా అన్నారు. ఈ వ్యక్తి ఇలా తొందర తొందరగా తన ధనమును దైవ మార్గంలో ఖర్చు చేస్తూ ఏమి లేకుండా చేసుకుంటున్నాడు అని అన్నారు. కాని వారు మాత్రం ఆ ముఅల్లిమ్ గారితో ఇలా అన్నారు. నిజానికి అహ్మదియ్య జమాఅత్‌లో చేరిన తరువాతనే వారికి ఆర్థిక త్యాగాల ప్రాధాన్యత మరియు భావనలు అర్థమయ్యాయి. మరల ఇలా తెలిపారు: వారు అల్లాహ్ మార్గంలో త్యాగాలు చేయడం ప్రారంభించగానే వారి పనిలో చాలా శుభములు కలిగాయి. ప్రజలు ఏమి అనుకున్నా కూడ సరే కాని నిజానికి వారికి ఆ సంవత్సరం వేరు వేరు ప్రాంతాలలో మరొక ప్లాట్ కొనుగోలు చేయు అవకాశం మరియు రెండు ఇళ్ళను నిర్మించు భాగ్యము లభించినది. ఇవన్నియు అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయడం మరియు జమాఅత్ కొరకు ప్లాట్ ఇవ్వడం వలన కల్గిన శుభములు.

మరల సేరలేవన్‌కు చెందిన ఘటనయే, నూతన అహ్మదీయులు ఏ విధముగా విశ్వాసంలో, స్వచ్ఛతలో అభివృద్ధి చెందుతున్నారో తెలుస్తుంది. వారి ప్రాంతం ఫోర్ట్ లోకో మిష్నరి జిబ్రయీల్ గారు ఈ విధముగా వ్రాసారు: ఒక నూతన అహ్మదీయుడికి వక్ఫే జదీద్ చందాను గూర్చి తెలియజేయడం జరిగింది. ఒక గ్రామంలో క్రొత్తగా జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. నూతన అహ్మదీయుల జమాఅత్. ఆ సందర్భములోనే ఒక అంధురాలు ఒక పిల్లవాడి సహాయంతో నా వద్దకు వచ్చినది. ఆపై ఇలా అన్నారు. నేను ఎలాంటి వాగ్దానంను వ్రాయించలేదు, కాని నా వద్ద ఉన్నటు వంటి ఈ రెండు వేల లేవన్‌లను వక్ఫేజదీద్ చందాగా చెల్లించుటకు వచ్చాను. అందుకు మన మిష్నరీ గారు మీరు ఎందుకు ఇంతగా ఇబ్బంది పడుతూ వచ్చారు, నన్ను పిలిచినచో నేనే స్వయముగా మీ వద్దకు వచ్చేవాడిని కదా! అని అన్నారు. అందుకు ఆ మహిళ ఈ విధముగా సమాధానం ఇచ్చింది. ఆ వృద్ధురాలి ఈ సమాధానం వినండి. పేద మహిళ, పైగా చదువుకోలేదు. ఇలా తెలిపినది. నేను కొద్ది మొత్తంలోనే చందా ఇస్తున్నాను. అది కూడ నేను మిమ్ములను మా ఇంటికి పిలిచి ఇవ్వాలా?. నేను మొత్తం పుణ్యాన్ని పొందాలనుకుంటున్నాను. అందుకే స్వయముగా నేనే వచ్చాను.

అయివరి కోస్ట్ రిజన్‌కు చెందిన సాన్ పెదురూకు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా తెలిపారు. కోలిబాలి సాహెబ్ అనే ఒక జమాఅత్ సభ్యుడు ఉన్నాడు. మరల ఇలా తెలిపారు: వారు రమజాన్ మాసంలో నాకు ఫోన్ చేసి వక్ఫే జదీద్ చందాను గూర్చి రమజాన్ మాసంలో చందా చెల్లించవచ్చునా? లేదా చందాను రెట్టింపు చేయవచ్చునా అని అడిగి తెలుసకున్నారు. అందుకు నేను అతనితో ఇలా అన్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంలు రమజాన్ మాసంలో అధికముగా దైవ మార్గంలో ఖర్చు చేసేవారు. ఆపై వారికి వాటి ప్రాధాన్యతలను గూర్చి కూడ వివరించాను. ఆపై వక్ఫే జదీద్ మరియు తహ్‌రీకే జదీద్ చందాలను గూర్చి కూడ వివరించాను. వాటిని ఏ విధముగా ఇస్లాం వ్యాప్తి కొరకు ఖర్చు చేస్తారో కూడ తెలిపాను. ఆపై తప్పని సరి కాకపోయినా కూడ తమ స్థోమతను బట్టి రమజాన్ మాసంలో ఎక్కువగా దైవ మార్గంలో ఖర్చు చేయుటకు ప్రయత్నించాలి. మొత్తానికి వారు మొదటి నుండే ప్రతి నెల క్రమం తప్పకుండా 20 వేల ఫ్రాంక్‌లను చందాలుగా చెల్లించేవారు వారు ఈ విధముగా వాగ్దానం చేశారు. కేవలం రమజాన్ మాసంలోనే గాకుండా ఇతర అన్ని మాసాలలో కూడ తమ ముఖ్య చందాలతో పాటు 30వేల ఫ్రాంక్‌లను అధికముగా చెల్లించెదును అని వాగ్దానం చేశారు. అధిక ధనమును కూడ ప్రత్యేకించి వక్ఫేజదీద్ మరియు తహ్‌రీకే జదీద్‌లో చెల్లిస్తానని వాగ్దానం చేశారు. అంతేగాకా ఇన్షా అల్లాహ్ ఈ సంవత్సరపు చివరి వరకు వక్ఫే జదీద్‌లో అధికముగా చెల్లించడమే గాకుండా వాగ్దానమును కూడ రెట్టింపు చేస్తానని వాగ్థానం చేశారు. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు రమజాన్ మాసం తరువాత నుండి సంవత్సరపు చివరి వరకు ప్రతి నెల తొలి రోజులలోనే ఎంతో బాధ్యతగా స్వయముగా ముఖ్యచందాలను తీసుకొని వచ్చి ఇచ్చేవారు.

ఇది ఇస్లాం వ్యాప్తి కొరకు చేయు త్యాగం. ఖర్చును గూర్చిన ప్రస్తావన వచ్చినందున ఇక్కడ మరొక విషయాన్ని కూడ తెలియపరుస్తాను. గత సంవత్సరం అల్లాహ్ తాలా జమాఅత్‌కు 187 మస్జిద్‌లను నిర్మించు భాగ్యమును కల్పించాడు. ఇవియే గాకుండా ఆఫ్రీకా దేశంలో 105 మస్జిద్‌ల నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. అదే విధముగా 144 మిషన్ హౌజ్‌లు నిర్మించబడ్డాయి. వీటలో అధికముగా ఆఫ్రీకాలోనే నిర్మించబడ్డాయి. మరో 45 మిషన్ హౌజ్‌లు నిర్మాణంలో ఉన్నాయి. ఇవియే గాకుండా వెంటనే మిషన్ హౌజ్‌ను నిర్మించలేని ప్రాంతాలలో అక్కడ భవనాలను అద్దేకు తీసుకోవడం జరుగుతుంది. ఆఫ్రీకాలో 731 మిషన్ హౌజ్‌లు మరియు మురబ్బి భవనాలను అద్దేకు తీసుకున్నారు. అదే విధముగా ఇతర ఆసియా దేశాలలో కూడ 632 మిషన్ హౌజ్‌లను అద్దెకు తీసుకోవడం జరిగింది. మొత్తానికి ఈ విషయాన్ని తెలియజేశాను. సాధారణముగా వక్ఫేజదీద్ చందాలో అధిక భాగం ఆఫ్రీక దేశాలలో ఖర్చు చేయడం జరుగుతుంది.

మస్జిద్‌లను నిర్మించు విషయాన్ని చూసినచో ఈ పనులు కూడ అంత తేలికగా పూర్తి కావు. ప్రతి చోట వ్యతిరేకుల వ్యతిరేకతలను కూడ అధిగిమించవలసి ఉంటుంది. అయినా కూడ అల్లాహ్ తాలా ప్రీతి కొరకు జమాఅత్ ఈ పనులన్నింటిని చేస్తుంది. పైగా జమాఅత్ అభివృద్ధిని గూర్చి అల్లాహ్ తాలా వాగ్థానాలు ఉన్నాయి. అందుకే అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయ సహకారాలు కూడ అందుతున్నాయి.

కోంగో కన్షాసాకు చెందిన ఒక ఘటనను ప్రస్తావించుతాను. అక్కడ ముబల్లిఘ్ గారు ఈ విదముగా వ్రాసారు: అక్కడ బందూందో రిజన్‌లో ఒక జమాఅత్‌ను ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాలు అవుతుంది. మస్జిద్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. అక్కడి సున్ని ముసల్మానులు అహ్మదీయులను ఇబ్బంది పెట్టడంలో మరియు ప్రభుత్వ కార్యాలయాలలో మనకు వ్యతిరేకముగా ఫిర్యాదులు చేయడంలో ఏ మాత్రం వెనుకడుగు వేయలేదు. వారి పన్నాగం ఫలించనిచో చంపుతామని కూడ బేదిరించేవారు. మొత్తానికి వ్యతిరేకులకు ఏ విధముగా కూడ విజయం చేకూరలేదు. కాని మరోవైపు మస్జిద్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆ నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యతలు తీసుకున్న ఒక అహ్మదీయ మిత్రుడు ఇలా తెలిపారు. మస్జిద్ నిర్మాణం పనులు కొనసాగుతున్న తరుణంలో ఒక రోజు అక్కడి యునివర్సిటీకి చెందిన ఒక క్రైస్తవ ప్రొపేసర్ మా వద్దకు వచ్చి మస్జిద్ నిర్మాణంలో మాకు సహాయం అందించసాగారు. దూరం నుండి అహ్మదీయులు ఇసుకను మోసుకొని వస్తున్న తరుణంలో వారు అమ్మదీయులతోకలసి చక్రాల డబ్బాలో ఇసుకను తీసుకవచ్చారు. ఒకవైపు వ్యతిరేకులు తమ దుర్గుణాలను చూపుతుండగా మరోవైపు అల్లాహ్ తాలా అన్యుల ద్వారా సహాయంను అందించసాగాడు. సహృధయులు ఇలాగే ముందుకు వస్తారు.

మరల కెమ్రూన్ సంఘటన. అక్కడి బువాద సెంజ్ అనే ప్రాంతంలో అధికముగా ముసల్మానులు ఉన్నారు. ఇది అక్కడి ఒక నగరం పేరు. ఆ నగరపు ఒక వీధి పేరు దౌఅలా. మరల ఇలా తెలిపారు: అక్కడ రెండు సంవత్సరాల క్రితం జమాఅత్‌ను ఏర్పాటు చేశారు. మస్జిద్‌ను కూడ నిర్మించడం ప్రారంభించారు. కాని అక్కడి అడ్మినిస్ట్రేటర్ నుండి పనులు నిలిపి వేయాలనే ఆదేశంతో కూడిన లేఖ

వచ్చింది. జమాఅత్ పనులను నిలిపి వేసింది. కారణాలు తెలుసుకోగా, అక్కడి ముసల్మానుల సంఘాలు గవర్నర్‌కు మరియు ఉన్నత అధికారులకు జమాఅత్ ఒక ఉగ్రవాద సంస్థ అని, వారికి ఇస్లాంతో ఎలాంటి సంబంధం లేదని లేఖలు వ్రాసారు. అందుకే వారు మస్జిద్‌ను నిర్మించకూడదు. ఈ దుష్ప్రచారమును ముస్లిం దేశాల మౌల్వీలు ఆయా ప్రాంతాలకు వెళ్ళి అక్కడ ప్రచారం చేస్తుంటారు. మొత్తానికి వారు కూడ లేఖలు వ్రాసారు. ఆపై దుఆలు కూడ చేయసాగారు. సంప్రదింపులు కూడ జరిపారు. మరల ఇలా తెలిపారు: ఒక నెల తరువాత అడ్మినిస్ట్రేటర్ మమ్ములను తమ కార్యాలయానికి పలిపించారు. అదే విధముగా అనేక ముస్లిం సంఘాల నాయకులను, వారి ముఖ్య ఇమాంలను ఇతరులను పిలిపించారు. అడ్మినిస్ట్రేటర్ గారు ఒక నివేదికను చదవడం ప్రారంభించారు. ముసల్మానుల ఫిర్యాదు మేరకు పనులను నిలిపివేశారు. మరల ఇలా తెలిపారు. మేము పనులను నిలిపి వేయించాము. కాని కెమ్రూన్‌కు చెందిన అనేక ప్రాంతాల నుండి మేము నివేదికలను తెప్పించుకున్నాము. అహ్మదియ్య జమాఅత్ ఇంటర్నేషనల్ జమాఅత్ అని తెలిసింది. 200ల కంటే పై బడిన దేశాలలో సేవలందిస్తుంది. 15 సంవత్సరాలుగా కెమ్రూన్‌లో కూడ సేవలందిస్తుంది. కెమ్రూన్‌లోని అనేక ప్రాంతాలలో కూడ మస్జిద్‌లను నిర్మించుకున్నారు. మొత్తానికి వారు ఇలా తెలిపారు. వీరు ధార్మిక సేవ చేస్తున్నారు. అవియే గాకుండా వారు చేస్తున్నటు వంటి సమాజ సేవలను గూర్చి ప్రస్తావించారు. అనేక ప్రాంతాలలో మంచి నీటి కోసం బోర్‌వెలులు వేయించారు. చేతి పంపులు ఏర్పాటు చేశారు. అనాథలను సంరక్షిస్తున్నారు. విద్యార్థులకు వారి విద్యా రంగంలో చేయుతను అందిస్తున్నారు. అదే విధముగా ఉగ్రవాద సంస్థలను వ్యతిరేకిస్తూ ఎల్లప్పుడు వారి చర్యలను ఖండిస్తుంటారు. మరల వారు ఇలా అన్నారు. జమాఅత్ శాంతి యుతముగా, మత సామరస్యతతో కూడ బోధనలు నేర్పుతుంది. మరల ఇలా అన్నారు. వీరు ఖడ్గాలతో గాకుండా పెన్నులతో జిహాద్ చేస్తుంటారు. ఈ విషయాలన్నింటిని ఆ అడ్మినిస్ట్రేటర్ వినిపించాడు. ఆపై ఇలా అన్నాడు. ఈ ప్రాంతానికి చెందిన పెద్ద పెద్ద ముస్లిం నాయకులు, పాలకులు, ఇతరులు కూడ వారి సమావేశాలకు హాజరు అవుతుంటారు. కావున వారి మస్జిద్‌నిర్మాణంను అడ్డుకోవడానికి సరైన కారణం లేదు. ఇక్కడ కూడ వారు మస్జిద్‌ను నిర్మించుకోవచ్చును. మరల ఇలా అన్నారు. వారు ఆ నివేదికను చదివి వినిపించిన తరువాత అక్కడ కూర్చున్న ముసల్మానులందరు లేచి నిలబడ్డారు. వారితో ఇలా అన్నారు. వీరు అవిశ్వాసులు. మేము వారిని అవిశ్వాసులుగానే భావిస్తుంటాము. మీరు తయారు చేసిన నివేదిక మమ్ములను సంప్రదించకుండా తయారు చేశారు. మేము ఆ నివేదికను ఒప్పుకోము. అందుకు అడ్మినిస్ట్రేటర్ కోపంతో ఇలా అన్నారు. నేను నా పనిని ఎలా చేయాలో నాకు తెలుసు. మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోండి. మొత్తానికి వారు మౌనంగా వెళ్ళిపోయారు. ఆ తరువాత జమాఅత్‌కు మస్జిద్‌ను నిర్మించుకొనుటకు అనుమతిని చ్చారు.

అహ్మదియ్య జమాఅత్ యొక్క సేవల మంచి ప్రభావంను చూడండి. అవి ప్రతి వివేకవంతుడిని ప్రభావితం చేస్తుంటాయి. జమాఅత్‌ను ప్రశంసించునట్లు చేస్తాయి. అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం కోసం పని చేస్తున్నప్పుడు అల్లాహ్ తాలా తప్పకుండా సహాయకుల సైన్యాన్ని అందిస్తాడు. స్వయముగా అల్లాహ్ తాలాయే వ్యతిరేకుల ఆటంకాలను దూరం చేస్తాడు.

అల్లాహ్ తాల అనుగ్రహాలు ఏ విధముగా అధికమవుతాయి అనే విషయాన్ని కూడ తెలుపుతాను. ఘానాకు చెందిన అపర్‌వేస్ట్ రిజన్‌కు చెందిన ఒక నివేదిక. ఇలా తెలిపారు. అక్కడ ప్రచారం చేయడం వలన 60 మంది బైఅత్ చేశారు. ఆ గ్రామంలో జమాఅత్‌కు చెందిన పచ్చి ఇటుకలతో నిర్మించిన ఒక మస్జిద్ ఉన్నది. మన అభివృద్ధిని చూసి అక్కడి అహ్మదీయేతర ముసల్మానులు మన మస్జిద్‌కు ఎదురుగా ఒక అందమైన పటిష్టమైన మస్జిద్‌ను నిర్మించారు. ఆ మస్జిద్ ద్వారా వారు మన నూతన అహ్మదీయులను తమవైపు ఆకర్షించుకోవాలని చూశారు. కొంత మంది విశ్వాస బలహీన అహ్మదీయులువారి వైపు వెళ్ళారు. తరువాత కాలంలో అక్కడ కూడ జమాఅత్ చాలా పెద్దగా, అందమైన మస్జిద్‌ను నిర్మించింది. ఇప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మన జమాఅత్ సభ్యులు క్రమం తప్పకుండా మస్జిద్‌కు వస్తున్నారు. అహ్మదీయేతరులు కూడ అధిక సంఖ్యలో రావడం ప్రారంభించారు. మన మస్జిద్ నమాజ్ చేయువారితో నిండిపోతుంది. కాని వారి మస్జిద్ మాత్రం ఖాళిగా ఉంటుంది. చాలా తక్కువ మంది వస్తారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ మస్జిద్‌లో నూతన అహ్మదీయుల కోసం శిక్షణ తరగతులు కూడ కొనసాగుతున్నాయి. ఫలితముగా జమాఅత్ ప్రతిరోజు అభివృద్ధి చెందుతున్నది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా సంఘటనలు ఇలాంటి గలవు. అల్లాహ్ తాలా స్వచ్ఛమైన వాగ్దానాలు చేస్తుంటాడు. అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన వాగ్దానాలను పూర్తి చేయును. అదృశ్య శక్తి ద్వార సహాయ సహకారములను అందిస్తున్నాడు. ఇక ముందు కూడ అందించును గాకా! ఇన్షా అల్లాహ్. అతని ప్రీతిని పొందుటకు అతని మార్గములో ఖర్చు చేయు అవకాశమును అతడు మనకు కల్పిస్తుంటాడు. తద్వారా అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులగుదుము. అల్లాహ్ తాలా మనక తన అనుగ్రహాలను పొందు భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

ఇప్పుడు నేను గత సాంప్రదాయం ప్రకారం గత సంవత్సరం అనగా 2021లో వఖ్ఫేజదీద్ యొక్క సంక్షిప్త నివేదికను మీ ముందు ప్రస్తావించెదను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గత సంవత్సరం 64వ సంవత్సరం ముగిసింది. ఈ సంవత్సరం జనవరి 2022 నుండి నూతన సంవత్సరం ప్రారంభమైనది. గత సంవత్సరపు నివేదిక ప్రకారం జమాఅత్ వఖ్ఫేజదీద్ కోసం చేసిన త్యాగం కోటి 12లక్షల77వేల పౌండ్లు. సుమారు 11.2 మిలియన్‌లు. గత సంవత్సరం కంటే ఈ త్యాగం 7లక్షల 42 వేల పౌండ్లను అధికముగా త్యాగం చేశారు.

ప్రాపంచిక ఆర్థిక పరిస్థితులను దృష్టియందుంచుకున్నచో అల్లాహ్ తాలా యొక్క చాలా పెద్ద అనుగ్రహం గలదు. ఈ సంవత్సరం కూడ ఇంగ్లాండ్ జమాఅత్ వసూలు ప్రకారంగా మొదటి స్థానాన్ని ఆక్రమించింది. పాకిస్తాన్ ఆర్థిక విలువలు పడిపోవడం వలన వారి స్థానం చాలా క్రిందికి చేరుకున్నది. అయినా కూడ వారు చాలా వరకు త్యాగాలను చేస్తున్నారు. మొత్తానికి స్థానాల దృష్ట్యా ఇంగ్లాండ్ మొదటి స్థానం, ఆ తరువాత జర్మనీ, అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరం జర్మనీ చాలా త్యాగం చేసింది. జర్మనీ మరియు ఇంగ్లాండ్‌క్కు తేడా ఉన్నది. కెనగా మూడవ స్థానం, అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్, ఘానా, బెల్జియం.

వ్యక్తిగత చందాల ప్రకారంగా అమెరికా మొదటి స్థానంలో, స్విజర్లాండ్, ఇంగ్లాండ్,

ఆఫ్రికాలో వసూలు ప్రకారముగా ఘానా మొదటి స్థానంలో ఉండగా, మారిషేస్, నైజీరియా,చ బుకీనాఫాసో, తంజానియా, సేరలేవన్, లైబీరియా, గేంబియా, యుగేండా, చివరిలో బెనిన్.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 14లక్షల 45వేల మంది పాల్గొన్నారు.

వసూలు ప్రకారంగా ఇంగ్లాండ్‌ను చూసినచో ఇస్లామాబాద్ మొదటి స్థానం, ఫార్నహం, వేస్టర్ పార్క్, చీమ్ సౌత్, ఆల్డర్ షాట్, బర్మింగం సౌత్, వాల్‌సాల్, జిలింగం, గల్‌ఫోర్డ్, యూల్.

వసూలీ ప్రకారం మొదటి 5 ప్రాంతాలు: బైతుల్ ఫుతూహ్, ఇస్లామాబాద్, మస్జిద్ ఫజల్, బైతుల్ ఎహ్‌సాన్, మిడ్‌లాండ్.

అత్ఫాల్: అత్ఫాల్ ప్రకారంగా మొదటి 10 జమాఅత్‌లు ఇస్లామాబాద్, ఆల్డర్ షాట్, ఫార్నహం, రోహేంపటన్, గుల్‌ఫోర్డు, యూలు, మిచం పార్క్, బైతుల్ ఫుతూహ్, వాల్‌సల్, బర్మింగం వెస్ట్.

వసూలీ ప్రకారం జర్మనీ స్థానాలు : మొదటి 5అమారత్‌లు: హెంబర్గ్, ఫ్రాంక్‌ఫోర్ట్, గ్రేస్‌గేరావు. వేజ్‌బాన్, డిస్టన్ బాగ్.

వసూలీ రీత్య మొదటి 10 జమాఅత్‌లు. రోడర్‌మార్క్, రోడ్‌గావు, నోవేస్, రోడర్‌జియం, మహ్దీ ఆబాద్, ఫెడ్ బర్గ్, హెనావు, ఫ్లోరస్ హాయిం, ఫ్రాంక్ తాల్, కోబ్లేజ్, నిదా

అత్ఫాల్‌కు చెందిన మొదటి 5 రీజన్‌లు: హెంబర్గ్, సౌత్ వెస్ట్ హెసన్, తావున్స్, హెసన్ మిట్టే, రేయిన్ లేండ్ ఫాల్జ్,

వసూలీ రీత్య కెనడాకు చెందిన అమారత్‌లు: వాన్, కేలిగరి, పీస్ విలేజ్, వెక్‌నోవర్, బ్రాంటన్ వెస్ట్,

కెనడాకు చెందిన మొదటి 10 జమాఅత్‌లు: హదీఖ అహ్మద్, మిల్టన్ వేస్ట్, బ్రెట్ ఫోర్డ్, దర్హం, మిల్టన్ ఈస్ట్, రేజినా, ఉట్టావా వేస్ట్, విన్నిపెగ్, హమల్టెన్ మౌంటెన్ అబోర్డ్ ఫోర్డ్.

అత్ఫాల్ కు చెందిన అమారత్‌లు: వవుగన్, పీస్ విలేజ్, కేలిగరి, టొరాంటో వేస్ట్, బ్రేమంటన్ వేస్ట్,

అత్ఫాల్‌కు చెందిన మొదటి 5 స్థానాలు: హదీఖే అహ్మద్, బ్రాడ్ ఫోర్డ్, దర్హం, లండన్, మిల్టన్ వేస్ట్.

అమెరికాకు చెంఇన మొదటి 10 స్థానాలు: మేరిలాండ్, లాస్ ఏంజిల్, డెట్రాయిట్, సెలికోన్ వేలి, బూస్టాన్, ఆస్టన్, ఫోనేక్స్, సేరాకోస్, లాస్‌వేగస్, పిచ్ బర్గ్.

అత్ఫాలుల ప్రకారం మొదటి 10 జమాఅత్‌లు. మేరిలాండ్, లాస్ ఏంజిల్, సేటల్, ఓర్లాండ్, ఆస్టన్, సెలికాన్ వేలి. ఫేనేక్స్, పిచ్ బర్గ్, లాస్ వేగాస్, జైన్.

పాకిస్తాన్‌లోని పెద్దల మొదటి మూడు స్థానాలు గల జమాఅత్‌లు: లాహోర్, రబ్వా, కరాచి, జిల్లాల వారిగా స్థానాలు, ఇస్లామాబాద్, ఫైసలాబాద్, గుజ్రాత్, గుజ్రాన్‌వాలా, సర్గోధా, ముల్తాన్, ఉమర్ కోట్, హైదరాబాద్, మీర్ పూర్ ఖాస్, దేరా ఘాజి ఖాన్.

వసూలీ ప్రకారంగా మొదటి 10 జమాఅత్‌లు: ఇస్లామాబాద్ నగరం, డిఫేన్స్ లాహోర్, టౌన్ షిఫ్ లాహోర్, కలష్టన్ కరాచి, దారుజ్జికర్ లాహోర్, మాడల్ టౌన్, గుల్షనాబాద్ కరాచి, సమన్ ఆబాద్ లాహోర్, అజీజాబాద్ కరాచి, అల్లామా ఎక్బాల్ టౌన్ లాహోర్.

అత్ఫాల్ ప్రకారం మొదటి మూడు జమాఅత్‌లు. లాహోర్, కరాచి, రబ్వా. అత్ఫాల్ జిల్లాల వారిగా: ఇస్లామాబాద్, సియాల్కోట్, రావల్ పిండి, సర్గోదా, ఫైసలాబాద్, గుజ్రాత్, హైదరాబాద్, మీరా పూర్ ఖాస్, ఉమర్ కోట్, నార్వాల్.

అసాధారణ ప్రయత్నం చేయు జమాఅత్‌లు: డర్గ్ రోడ్ కరాచి, నూర్ పూరా లాహోర్, గుజ్రన్ వాలా నగరం, బైతుల్ ఫజల్ ఫైసలా బాద్, పేషావర్, దిల్లిగేట్ లాహోర్, కోట్లి ఆజాద్ కశ్మీర్. నన్కానా సాహెబ్.

భారత దేశపు మొదటి 10 రాష్ట్రాలు: కెరళ, జమ్ము కశ్మీర్, తమిళనాడు, తెలంగాణ, కర్నాటకా, ఓడిసా, పంజాబ్, వేస్ట్ బెంగాల్, దిల్లి, మహారాష్ట్రా.

మొదటి 10 జమాఅత్‌లు: హైదరాబాద్, ఖాదియాన్, కెరలాయి, పిత్తా పిరం, కోయంబత్తూర్, బెంగులూర్, కలకత్తా, కాలికట్, రిషినగర్, మేలాపాలం.

ఆస్ట్రేలియాకు చెందిన 10 జమాఅత్‌లు: మెలాబర్న్ లాంగ్ వారిన్, కాసిల్ హిల్, మర్సడన్ పార్క్, ఎడిలాండ్ సౌత్, మెలిబోర్న్ బేర్విక్, పిర్త్, పెనిర్స, ఎడ్‌లాండ్ వేస్ట్, లోగన్ ఈస్ట్.

పెద్దలలో ఆస్ట్రేలియా జమాఅత్‌లు: మెలిబర్న్ లాంగ్ వారన్, కాసల్ హిల్, మర్సడన్ పార్క్, ఎడ్‌లాండ్ సౌత్, మెల్‌బోర్న్ బేర్విక్, ఫిర్త్, పెనిర్త్, ఎడ్‌లాండ్ వెస్ట్, బ్లాక్ టౌన్, కెంబర్.

అత్ఫాల్‌కు చెందిన మొదటి 10 జమాఅత్‌లు: మెల్ బర్న్ లాంగ్ వార్న్, ఎడ్‌లీడ్ సౌత్, మెల్‌బర్న్ బేర్విక్, లోగన్ ఈస్ట్, ఫిర్త్, కాసల్ హిల్, మెల్ బర్న్ వేస్ట్, మౌంట్ డ్రౌట్, పెనర్త్, బెస్రబన్ సెంట్రల్.

ఇవి వారి వారి స్థానాలు. అల్లాహ్ తాలా త్యాగాలు చేయు వారందరి ధన, మన ప్రాణాలలో శుభములను కల్గించుగాకా!. ఆమీన్.

యూదులు క్రైస్తవుల మధ్య గల భేదాభిప్రాయాల పరిష్కారము కూడ ఇందులో చూపబడింది. మరియమ్మ కుమారుడైనా ఏసు సిలువ ద్వారా మరణించబడ్డాడు. కావున అతడు శాపగ్రస్థుడు. ఇతర ప్రవక్తల వలే వారు ఉన్నత స్థాయిని పొందలేదనునది వారి తప్పిదములలో, భేదాభిప్రాయాలలో ఒకటి. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లో నీవు అల్లాహ్‌ను కాకుండా మరెవ్వరిని ఆరాధించకుమని తెలుపబడింది. మానవులను గాని, జంతువులను గాని, సూర్య చంద్రులను గాని, నక్షత్రాలను గాని, మరే ఇతర మాధ్యమాలను గాని, మీ అంచంచల కోరికలు గల మనస్తత్వమును గాని. కావున మీరు జాగ్రతపడుడు. దేవుని బోధనలకు గాని, పవిత్ర ఖుర్ఆన్ మార్గదర్శనమునకు గాని విరుద్ధముగా ఒక్క అడుగైనా వేయకుము. ఎవడేని పవిత్ర ఖుర్ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వాడు విముక్తి ద్వారమును తన చేతులారా తనపై మూసుకొనువాడగునని నేను మీకు నిజముగా తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్ఆన్ చూపినది. మిగిలినవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. దానిని అమితముగా ప్రేమించుము. ఎంతగాననగా మీరు ఎవరిని ప్రేమించ నంతగా. ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి **అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్ఆన్** అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్ఆన్‌లో గలవని తెల్పినాడు. ఇదే సత్యము. ఇట్టి గ్రంథానికి కాకుండా మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు గల మూలాధారము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృడపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము ఆకాశము క్రింద లేదు. ఖుర్ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, ఇదొక గొప్ప సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది. పవిత్ర ఖుర్ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే. ఇంజీల్‌ను తీసుకవచ్చిన పరిశుద్ధాత్మ ఒక పావుర రూపంలో అవతరించినది. అది బలహీనమైన, శక్తిహీనమైన ఒక పక్షి. దానిని పిల్లి కూడ పట్టుకోగలదు. అందుకోసమే క్రైస్తవులు రోజురోజుకు బలహీనతలకు లోనవుచున్నారు. వారిలో ఆధ్యాత్మికత కనుమరుగైనది. ఎందుకనగా వారి విశ్వాసపు సుస్థిరత కేవలం పావురముపైనే ఆధారపడి యుండెను. కాని పవిత్ర ఖుర్ఆన్‌ను తీసుకవచ్చిన పరిశుద్ధాత్మ మాత్రము భూమిపై నుండి ఆకాశము వరకు విస్తరించిన ఒక వైభవోపేతమైన రూపములో అవతరించి, తన ఉనికి స్వభావమును భూమ్యాకాశములలో నింపెను. కనుక ఆ పావురపు సామర్థ్యము ఎక్కడా? ఈ వైభవోపేతుని ప్రకాశములు ఎక్కడా?. ఈ ప్రస్తావన పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ గలదు. ఒకవేళ అధ్యాయములు, అర్థముల నుండి దూరముండనిచో పవిత్ర ఖుర్ఆన్ మానవున్ని కేవలం ఏడు రోజులలోనే పరిశుద్ధున్ని చేయగలదు. మీరు స్వయముగా ఖుర్ఆన్ నుండి దూరముగా పారిపోకున్నచో అది మిమ్ములను సందేశహరుల వలే తీర్చిదిద్ద గలదు. పవిత్ర ఖుర్ఆన్ కాకుండా మరే ఇతర గ్రంథము తనను పఠించువారి కొరకు ప్రారంభములోనే **ఎహ్దినస్సిరాతల్ ముస్తకీమ సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం** (ఫాతిహా: 6-7) అనే దుఆను నేర్పించి నమ్మకమును కల్పించింది. అనగా పూర్వికులకు చూపిన నీ వరముల మార్గము మాకు చూపుము. ఆ వరములు ప్రవక్తృత్వం, సత్యవాదుత్వం, అమరత్వం, సంస్కర్తత్వం. అందుకే సహసించి ముందడుగు వేయుము మరియు పవిత్ర ఖుర్ఆన్ ఆహ్వానాన్ని తిరస్కరించకుము. మీ పూర్వీకులకు ఇచ్చిన వరములనే అతడు మీకు ఇవ్వదలిచాడు. ఇస్రాయీలీల రాజ్యం, ఇస్రాయీలీల పవిత్ర ఆరాధన మందిరమును మీకు నోసంగలేదా?. అది నేటి వరకు మీ ఆధీనములోనే ఉన్నది. కావున ఓ బలహీన అభిమతం గలవారా!, ఓ సాహస హీనులారా! మీ దైవం ప్రాపంచికపరమైన ఇస్రాయీల రాజ్యంనకు మిమ్ములను ప్రతినిధులను చేసినను, ఆధ్యాత్మిక పరమైన రాజ్య పరంపరకు ప్రతినిధులను చేయులేదని మీరు భావిస్తున్నారా?. వాస్తవానికి అల్లాహ్ తాలా వారికన్న అధికముగా మిమ్ము అనుగ్రహించాలని నిశ్చయించుకున్నాడు. అల్లాహ్ తాలా వారి ఆధ్యాత్మిక, ప్రాపంచిక సిరి సంపదలకు మిమ్ములను వారసులను చేశాడు. కాని మీ సిరి సంపదలకు మాత్రం అల్లాహ్ తాలా మరెవరిని వారసులుగా చేయడు. ప్రళయకాలం వచ్చునంత వరకు అల్లాహ్ తాలా దైవ వాణుల, సువార్త వాణుల, సంభాషణల, సంబోధనల వరముల నుండి మిమ్ము ఏమాత్రం దూరం చేయడు. గతంలో పూర్వికులకు అనుగ్రహించిన వరములన్నింటిని అతడు మీకు తప్పకుండా అనుగ్రహించును. కాని ఏ వ్యక్తి అయితే దైవాన్ని కించపరుస్తూ తనపై దైవ వాణి అవతరించకున్నను అవతరించినదని, దేవుడు సంభాషణల ద్వారా, సంబోధనల ద్వారా అతనిని పలకరించకున్నను తనను పలుకరిస్తున్నాడని ప్రకటించుకొను వాడు మాత్రం నాశనమగునని నేను దేవున్ని అతని దూతలను సాక్షిగా నిలుపుతూ ప్రకటిస్తున్నాను.

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

(2వ పేజీ తరువాత)

(3) పౌరులందరి ప్రాణము, ధనము సురక్షితముగా వుండును.

(4) అన్ని రకాల విభేదములు, వివాదముల పరిష్కారము కొరకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆశ్రయించెదరు. ప్రతి ఒక్కరి తీర్పు వారి జాతి శాసనము ప్రకారము చేయబడును.

(5) యూదులపై లేదా ముస్లిములపై ఏదేని జాతి యుద్ధమునకు దిగినచో యూదులు, ముస్లిములు పరస్పరం సహకరించుకొందురు.

(6) మదీనాపై ఎవరైనా దాడి చేసినచో అందరు కలిసి ఆ దాడిని ఎదుర్కొందురు.

(7) మక్కా ఖురైషీలకు లేదా వారి అనుయాయులకు యూదుల తరపున ఎలాంటి సహాయము లేదా ఆశ్రయము ఇవ్వకూడదు.

(8) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేనిదే ఏ ఒక్కరు యుద్ధము కొరకు వెల్లరాదు.

(9) ఈ ఒప్పందము ప్రకారము ఏ క్రూరుడు లేదా అశాంతి కారకుడు శిక్ష నుండి తప్పించుకోలేడు.

పైన ప్రస్తావించబడిన యూదుల తెగలు కొన్ని ఒప్పందములను భంగపర్చినాయి, ఔస్, ఖజ్రజ్ లోని కొందరు అన్యారాధకులు ముస్లిములతోనే కలిసి వుండుట క్షేమమని భావించి భాహ్యముగా ఇస్లాం స్వీకరించారు. కాని వారి హృదయములలో విశ్వాసము తొంగి చూడలేదని తర్వాతి సంఘటనలు నిరూపించాయి. ఎందుకనగా ప్రతి ఆపద సందర్భములో వారు తమ దాంబిక మనస్తత్వమును ప్రదర్శించిరి. ఏది ఏమైనప్పటికి ఈ ఒప్పందము వలన ముస్లిములు, యూదుల మధ్య సంబంధములు దృఢమైనవి. మదీనాలో ఒక రకమైన గట్టి క్రమ శిక్షణ, వ్యవస్థ గల ప్రభుత్వము కొలువు దీరినది. దీనికి నాయకునిగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమితులైరి.

ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో చాకచక్యంగా మదీనా ప్రభుత్వ పరిపాలన బాధ్యతలను స్వీకరించుట, అనంతరం గొప్ప ప్రవర్తనలు, సామరస్యము, సమానతలు, సంపూర్ణ న్యాయము, నిజాయితి ద్వారా పవిత్ర మదీనాను ఒక ఆదర్శవంతమైన ప్రభుత్వముగా తీర్చిదిద్దుట తమ దేశములోనే ప్రజల అధిక శాతం ఓట్ల ద్వారా ఎన్నికయ్యే లేదా నియమించబడిన ప్రతి నాయకునికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుత ఆదర్శముగా నిలిచిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆధ్యాత్మిక స్థాయి, అంతస్తును అటుంచితే ఏ ఏ ప్రత్యేక కార్యముల వలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సఫలమైన, అందరి మన్ననలు పొందిన ప్రభుత్వ నాయకునిగా కనిపించిరో ఆయా విషయముల ఆధారంగా ఇప్పుడు నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ప్రస్తావించదలచితిని. కొందరు తిరుగాబాటుదారులు మినహా ఈ రాష్ట్రములోని ప్రజలు వారి సల్లం కొరకు తమ ప్రాణాలను త్యాగము చేయుటలో తమకు గర్వకారణముగా భావించేవారు.

అన్నిటికంటే ప్రత్యేకంగా కనిపించే మొదటి ప్రాముఖ్యత మత స్వతంత్రము, స్వేచ్ఛ. ఎందుకనగా విభిన్న మతములు, ఆచారములను విశ్వసించే ప్రజలు నివసిస్తున్న రాష్ట్రములో ప్రతి ఒక్కరికి తమ విశ్వాసము, అభిప్రాయమును వెల్లడించు, శాంతియుతంగా ప్రచారము చేయు, ఆచరించుటకు స్వతంత్రము వుండవలెను. మరొకరి మనసును గాయపర్చుటకు అనుమతి వుండకూడదు. ఇంతకు ముందు ప్రస్తావించినట్లు ఏకైక దేవుణ్ణి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించే, పవిత్ర ఖుర్‌ఆన్ శాసనమును ఆచరించు ముస్లిములతో పాటు మూసా (అ) శాసనమును అచరించే యూదులు, ఈసా అలైహిస్సలాంను విశ్వసించే కొందరు క్రైస్తవులు, విగ్రహారాధకుల తెగలు మదీనాలో వుండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుదుర్చుకున్న ఒప్పందము మేరకు నియమములను పాటిస్తు వారు సల్లం ప్రతి ఒక్కరికి మత స్వేచ్ఛ కల్పించిరి. అందరికి నాయకులైనందుకు ప్రజల వివాదములు వారి సమక్షములో ప్రవేశపెట్టబడినప్పుడు వారి వారి మతము, శాసనము, విశ్వాసము ప్రకారము తీర్పులు వెల్లడించేవారు.

చివరికి పవిత్ర ఖుర్‌ఆన్ ఇట్లు ప్రకటించెను. అల్లాహ్‌ను తప్ప వారు (ప్రార్థనలలో) పిలుచువారిని మీరు తిట్టకుడు. లేనిచో వారు శత్రువులై మూఢత్వము వలన అల్లాహ్‌ను తిట్టెదరు. (అల్ అన్‌ఆమ్-109)

అన్యారాధకులు ఉహద్ యుద్ధము సందర్భమున ముస్లిం అమరవీరుల శవాలను అవమానపర్చిరి. హజ్రత్ హంజ కాలేయమును నోటితో కొరికిరి. కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు వారితో ప్రతీకారము తీర్చుకొనుటకు ఆలోచించక ఎల్లప్పుడు వారితో మంచిగానే ప్రవర్తించిరి.

హజ్రత్ హసన్ బిన్ అస్వద్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఒక యుద్ధము సందర్భమున హతులలో కొందరు పిల్లల శవాలు కూడ లభించెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వాకబు చేయగా ఒక వ్యక్తి ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్త సల్లం! వీరు అన్యారాధకుల పిల్లలే కదా! బదులుగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. గుర్తుంచుకోండి! నేడు మీలో ఉత్తములైన వారు సైతం నిన్న అన్యారాధకుల పిల్లలుగానే వుండిరి. మంచిగా గుర్తు పెట్టుకోండి! ఒక పిల్లవాడు జన్మించినప్పుడు సత్యస్వభావముతోనే జన్మించును. తర్వాత అతని తల్లిదండ్రులు అతణ్ణి యూదునిగా లేక క్రైస్తవునిగా మారుస్తారు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 6 పుట 24 బేరూత్)

ఒక ప్రభుత్వ అధికారిగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖ్యమైన రెండవ ప్రాముఖ్యత ఉత్తమ న్యాయమైన పద్ధతి. న్యాయము ప్రపంచ శాంతికి మూలము. నేడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న అందోళన, అశాంతికి అతిపెద్ద కారణము న్యాయము లేకపోవడమే. తమవారితోనే కాక ఇతరులతో, శత్రువులతో సైతం న్యాయము, నిజాయితిగా వ్యవహరించాలని ఇస్లాం బోధిస్తుంది. దీని గురించి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవిత చరిత్ర అనేక గొప్ప ఉదాహరణలతో అలంకరించబడి వున్నది. సమయ భావము వలన కేవలం రెండు సంఘటనలను మాత్రమే ప్రవేశ పెట్టెదను.

ఏ జాతులలో ప్రవర్తనలు దిగజారిపోతాయో వాటిలో పక్షపాతము, అన్యాయము అధికమైపోతుంది. క్రమ క్రమంగా ఈ విషయము పాతుకుపోతుంది. ధనికులు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడినను శిక్ష నుండి తప్పించుకుంటారు. నిరుపేదలు, నిస్సహాయ సాధారణ ప్రజలు మాత్రమే శిక్షలు అనుభవిస్తారు. కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దయాసాగరులు, అనుగ్రహించువారు, కారుణ్య మూర్తులు అయినను శాసన ఆదేశములను అమలు పర్చుటలో చాలా పౌరుషము కలిగివుండిరి. న్యాయము, నిజాయితిని ఎన్నడు విస్మరించేవారు కాదు. బుఖారి షరీఫ్‌లో హజ్రత్ ఆయిషా (రజి) ద్వారా ఒక కథనము ఇట్లు ఉల్లేఖించబడెను.

"మఖ్జూమ్ తెగ వంశస్తురాలైన ఫాతిమా నామము గల ఒక మహిళ దొంగతనానికి పాల్పడెను. కావున మహా ప్రవక్త సల్లం వద్ద ఈ మహిళ విషయములో శిక్ష తగ్గింపు కొరకు సిఫారసు చేయవలెనని ప్రజలు భావించిరి. అందుకే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్యంత ప్రియమైన ఉసామా బిన్ జైద్‌ను సిద్ధము చేసిరి. వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి చాలా వినయముతో మనవి చేసిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును చాలా తప్పు బట్టారు. కోపముతో వారి ముఖము ఎర్రబారి పోయెను. వారిట్లనిరి. ఎవరైనా ధనికుడు దొంగతనము చేసినచో వదిలి పెట్టడం నిరుపేద చౌర్యమునకు పాల్పడినచో అతని చేతులను నరికివేయడం ఇస్రాయీల్ సంతతి వారి అలవాటుగా మారిపోయెను. కాని నా పరిస్థితి ఏమనగా ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా ఒక వేళ ముహమ్మద్ కుమార్తె ఫాతిమా కూడ దొంగతనము చేసినచో నేను ఆమె చేతులను కూడ నరికివేస్తాను. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఆలా ఆలి ముహమ్మదిన్ వాబారిక్ వసల్లిమ్.

రెండవ సంఘటన ఇట్లు గలదు. బదర్ యుద్ధములో మక్కా అన్యారాధకులైన ఖైదీలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ అబ్బాస్ (రజి)

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**
అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).

కూడ వుండిరి. ఖైదీల పర్యవేక్షణ హజ్రత్ ఉమర్ (రజి)కు అప్పగించబడినప్పుడు వారు హజ్రత్ అబ్బాస్ (రజి)తో అందరి తాళ్లను గట్టిగా కట్టిరి. వీరందరు మస్జిద్ నబ్వీ ఆవరణలోనే వుండిరి. తద్వారా హజ్రత్ అబ్బాస్ (రజి) తీవ్ర నొప్పితో బాధ పడుతుండిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన మూలుగుతున్నట్లు విని తట్టుకోలేక పోయిరి. కావున వారికి నిద్ర పట్టలేదు. అన్సార్‌కు ఏదో విధంగా ఈ విషయము తెలిసిపోయినది. కనుక వారు హజ్రత్ అబ్బాస్ (రజి) తాళ్ళను వదులు చేసిరి. తద్వారా వారు మూలగడం మానేసిరి. హజ్రత్ అబ్బాస్ (రజి) మూలుగుతున్న శబ్దం ఎందుకు రావడం లేదు? అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లం! మీరు బాధపడుతున్న విషయమును గమనించి మేము వారి తాళ్లను వదులు చేశాము. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది అన్యాయమగును. ఇతర ఖైదీలందరి తాళ్లను కూడ వదులు చేయండి లేదా అబ్బాస్ తాళ్లను కూడ గట్టిగా బిగించండి. అప్పుడు అనుచరులు మిగతా ఖైదీలందరి తాళ్లను కూడ వదులు చేశారు.

మన విధేయతార్హులు, యజమాని అయిన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవిత చరిత్ర ద్వారా మనకు కనిపించే మరో ప్రత్యేకత ఏమనగా ప్రతి క్లిష్టమైన ఘడియలో తమ జాతికి మార్గదర్శనము చేయుటకు ఎల్లప్పుడు సిద్ధముగా వుండుట ఒక సఫలమైన నాయకునికి, పాలకునికి తప్పనిసరి అని నొక్కి చెప్పిరి. సాధ్యమైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకొని జాతికి దిశానిర్దేశం చేస్తూ జాతికి ధైర్యము చెప్పవలెను. దీని గురించి ఒక్క సంఘటన మాత్రమే ప్రవేశపెట్టుతున్నాను.

కదంకముల యుద్ధము సందర్భమున రక్షణపరంగా, యుద్ధ ఎత్తుగడల దృష్ట్యా మదీనా చుట్టు కందకములు త్రవ్వబడుతుండెను. అనుచరులు ఆకలి బాధను తట్టుకొనుటకు తమ కడుపుకు రాళ్లు కొట్టుకొని వుండిరి. త్రవ్వుతుండగా ఒక రాయి విరగడం లేకుండెను. అనుచరులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో మార్గదర్శనము పొందాలని ఆశించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొనిరి. అప్పుడు వారు కూడ ఆకలి బాధను తట్టుకొనుటకు తమ కడుపుకు రెండు రాళ్ళు కట్టుకొని వుండిరి. అదే స్థితిలో వారు సుత్తె తీసుకొని ఆ రాయిపై మూడు సార్లు కొట్టి, ఆ రాయిని ముక్కలు ముక్కలు చేసిరి. అల్లాహ్ మహిమ ఇంతటి బలహీన, అచేతన స్థితిలో వారికి అల్లాహ్ తఆలా ప్రతి దెబ్బకు చుట్టు ప్రక్కల వున్నటువంటి పెద్ద పెద్ద ప్రభుత్వములను ముస్లిములు జయిస్తున్నట్లు దృశ్యములను అల్లాహ్ తఆలా చూపించెను. ప్రతి దెబ్బకు అల్లాహు అక్బర్ నినాదము చేసిరి. అనంతరం సిరియా, ఈరాన్, సన్ఆ, యెమెన్ రాజభవనముల తాళం చెవులు నాకు ఇవ్వబడెనని అనుచరులకు శుభవార్త వినిపించిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములోనే ఇస్లాం అరబ్ ద్వీపమంతా విజయము సాధించెను. వారు స్వర్గస్తులైన తర్వాత తొమ్మిద (9) సంవత్సరముల లోపే అరబ్ అంతటా ముస్లిముల రాజ్యము స్థిరపడినది.

ప్రముఖంగా కనిపించే మరో విశిష్టత ఏమనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రభుత్వాధికారిగా మారక ముందు మరియు తర్వాతి జీవితంలో ఎలాంటి వ్యత్యాసము కనిపించదు. బీద, అచేతన స్థితిలో వారు మక్కాలో ఏ విధంగా జీవితము గడిపిరో అలాగే మదీనాకు రాజుగా మారిన తర్వాత కూడ అదే సాధారణ స్థితిలో తమ జీవితము గడిపిరి. కాని ఒక వైపు ఈరానీ నాయకుల అంగరంగ వైభవము, భయభ్రాంతి మొత్తం ఆసియాలో కనిపిస్తుండెను. మరో వైపు రోమ్ ప్రభుత్వము తమ ఐశ్వర్యములు, వైభవ స్థాయిని పశ్చిమములో చూపిస్తుండెను. ఈ రెండు స్వతంత్ర ప్రభుత్వముల మధ్య నున్న అరబ్ తెగలు సైతం తమ బానిసల సేవకుల సేవలతో తమ స్థాయిని మించి తమ నాయకత్వ గొప్పతనాన్ని బహిర్గతపర్చుటకు ప్రయత్నిస్తుండిరి.

ఇటువంటి వాతావరణంలో ప్రపంచ అధినేత, శాశ్వత గర్వకారణమైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో సాధారణ, సామాన్య జీవితములో ఎలాంటి మార్పులు కనిపించలేదు. ఇంతేకాక మదీనా పౌరుల అభివృద్ధి, వారి పరిస్థితిని మెరుగు పరచుటకు తమపై, తమ కుటుంబ సభ్యులపై మరిన్ని కష్టములను మోపుతుండిరి. ఇంటి పనుల కోసం ఎలాంటి సేవకుడు లేకుండెను. పనులన్ని తాము స్వయముగా చేసుకునేవారు. ఇంట్లో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి చేసేవారని హజ్రత్ ఆయిషా (రజి)ను ప్రశ్నించగా వారిట్లు సమాధానమిచ్చిరి. '**యకూను ఫీ మిహ్నతి అహ్‌లిహి ఫఇజా హజరతిస్సలాతు ఖరజ ఇలస్సలాతి**' అనగా ఇంట్లో తమ కుటుంబ సభ్యుల పనులలో సహకరించేవారు, నమాజ్ సమయము కాగానే నమాజ్ కొరకు వెళ్ళిపోయేవారు.

(బుఖారి కితాబుస్సలాత్)

ఇదెంతటి గొప్ప ఆదర్శము. రాజు అయినను తమ ఇటి పనుల కొరకు ఒక్క జీతగాన్ని పెట్టుకొనని వ్యక్తిని ఎవరినైనా చూపగలరా! అరబ్ రాజుగా వారు లక్షలాది రూపాయలు, పశువుల మందకు మందలను అవసరమున్న ప్రజలకు పంచిపెట్టారు. ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద డెబ్బై (70) వేల దిర్‌హమ్‌లు వచ్చెను. మరొక హదీసు ప్రకారము తొంబై (90) వేల దిర్‌హమ్‌ల ప్రస్తావన గలదు. ఈ దిర్‌హమ్‌లను వారొక చాపపై పెట్టించి వాటిని పంచిపెట్టుటకు నిలబడిరి. మొత్తం పంచి పెట్టేంత వరకు అక్కడి నుండి కదలలేదు.

(అల్ వఫా బిఅహ్వాలిల్ ముస్తఫా ఇబ్నుల్ జౌజి పుట 447. బేరూత్)

ఒకసారి వారి వద్దకు ఒక వ్యక్తి వచ్చెను. వారు అతనికి మేకలతో నిండి వున్న ఒక లోయను బహుకరించిరి. ఓ నూతన ముస్లిం లోయ మధ్యలో వున్న భూమిని కూడ అడిగెను. వారు సల్లం అతనికి ఆ భూమి కంచెలను మేకల మందతో పాటు మొత్తం కానుకగా ఇచ్చి వేసిరి. ఆ వ్యక్తి తమ జాతికి తిరిగి చేరుకున్నప్పుడు ఇట్లనెను. ఓ నా జాతి ప్రజలారా! మీరందరు ఇస్లాంలో చేరండి. ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇంత అధికంగా పంచిపెడ్తారు. బీదరికము, ఆకలితో వారు ఎన్నడు భయపడరు.

(మజ్‌మవుజ్జవాయిద్ హైసమీ సంపుటి 9 పుట 13 బేరూత్)

కాని తమ స్వంతానికి, తమ కుటుంబ సభ్యుల కొరకు జాతీయ నిధి నుండి ఎలాంటి ప్రయోజనము పొందేవారు కాదు. ఎంతగా జాగ్రత్త పడేవారనగా ఒకసారి వారి మనుమడు (కుమార్తె కుమారుడు) హజ్రత్ ఇమామ్ హుసేన్ (రజి) బాల్యములో ఖర్జూరముల కుప్ప నుండి ఒకటి రెండు ఖర్జూరములు తీసుకొని తమ నోట్లో వేసుకొనిరి. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే నోట్లో వ్రేలు పెట్టి ఆ ఖర్జూరములను బయటికి తీసి వేసిరి. మనుమడా! ఇవి దానపు ఖర్జూరములు. మనకు ఇవి ధర్మబద్ధము కావు అని హితవు పలికిరి.

ఇంట్లో వున్న పరిస్థితి గురించి హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించారు. వారు తమ సోదరి కుమారుడైన ఉర్వ (రజి)తో ఇట్లు చెప్పిరి. "ఓ నా సోదరి కుమారుడా! మేము మొదటి రాత్రి చందమామ తర్వాత మరో చందమామను ఒక్కోసారి మూడు సార్లు చందమామను చూసేవారము. అనగా రెండు రెండు నెలలు గడిచినను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లో పొయ్యిలో మంట పెట్టే అవసరము వచ్చేది కాదు. హజ్రత్ ఉర్వ (రజి) ఇట్లనిరి. నేనిట్లంటిని. ఓ చిన్నమ్మా! అలాంటప్పుడు మీరు ఏమి తినేది? హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు సమాధానమిచ్చిరి. ***అస్వదాని*** అనగా రెండు వస్తువులు ఒకటి ఖర్జూరము రెండవది మంచినీళ్లతో పూట గడుపుకునేవారము. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇరుగుపొరుగున అన్సార్ వ్యక్తులు వుండేవారు. వారి వద్ద పాలిచ్చే మేకలు వుండేవి. వారు వాటి పాలను కానుకగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు పంపించేవారు. వారు సల్లం ఆ పాలనే మాకు త్రాగించేవారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారాల పట్టి, స్త్రీల నాయకురాలు హజ్రత్ ఫాతిమ (రజి) పరిస్థితి ఎట్లుండెననగా ఇంట్లో ఇసుర్రాయి నడుపుతు వారి






EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 24 FEB 2022 Issue No. 8.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

చేతులలో పొక్కులు వచ్చేవి. కొందరు బానిసలు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినట్లు తెలిసి ఇంటి పనులలో సహకరించుటకు ఒక బానిస కావాలని ఆమె కోరిరి. రాత్రి పొద్దుపోయాక మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె, అల్లుని వద్దకు వచ్చి వారి మధ్య పరుపులోనే కూర్చొని ఎంతో అప్యాయతతో ఇట్లు నచ్చచెప్పిరి. మీరు అడిగిన దాని కంటే ఉత్తమమైన విషయము నేను మీకు చెప్పనా! అదేమనగా మీరు తమ పరుపులలో పడుకొన్నప్పుడు 33 సార్లు సుబహానల్లాహ్, 33 సార్లు అల్‌హందులిల్లాహ్, 34 సార్లు అల్లాహు అక్బర్ అని చదవండి. ఇది మీకు ఒక సేవకుని కంటే అధిక మేలు కల్గించును.

చెప్పుకోదగ్గ ఇంకొక విషయము ఏమనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద జాతి నిధులు వుండేవి. వాటిలో నుండి తమ కొరకు లేదా తమ కుటుంబ సభ్యుల కొరకు ఖర్చు చేయుటను వారు పాపముగా భావించేవారు. ఇంతే కాక వారి స్వంత ఉపయోగమునకు సైతం చాలా నగదు వచ్చేది. అనుచరులు తమ వినయము, అనురాగము వలన అనేక కానుకలు వారికి సమర్పించుకునేవారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వంత అవసరాలకు, తమ భార్యాపిల్లల కొరకు వినియోగించుకోవాలని అనుచరులు కోరుకునేవారు. తమ తర్వాత తమ కుటుంబ సభ్యులు ఎలా జీవించగలరనే ఉద్దేశ్యముతో ఒక విలువైన నగదు, ఆస్తులు సమకూర్చుకున్నచో ఎలాంటి విమర్శించదగ్గ విషయము కాకుండెను. కాని వారు తుది శ్వాస విడిచినప్పుడు వారి ఇంటి పరిస్థితి కల్లకు కట్టినట్టు అమర్ బిన్ హారిస్ (రజి) కథనముతో స్పష్టమగుతుంది. వారిట్లు తెలిపిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించే సమయమున ఇంట్లో ఏమియును వదలలేదు. దిరహమ్, దీనార్, బానిస పురుషులు, స్త్రీలు ఏమియును లేకుండెను. ఒక్క తెల్లటి కంచర గాడిద, తమ ఆయుధములు, దానము చేసిన ఒక స్థలం మాత్రమే వుండెను.

హజ్రత్ సహల్ బిన్ సాద్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏడు దీనార్లు హజ్రత్ ఆయిషా (రజి) వద్ద పెట్టుకొమ్మని ఇచ్చిరి. చివరి వ్యాధిలో ఇట్లడిగిరి. ఓ ఆయిషా! నీ వద్ద వున్నటువంటి బంగారమును ఏమి చేశావు? నా వద్దనే వున్నదని వారు వేడుకొనిరి. దానము చేయమని వారనిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం స్పృహ కోల్పోయిరి. కావున హజ్రత్ ఆయిషా (రజి) వారి పనిలో నిమగ్నమైరి. స్పృహలోకి రాగానే బంగారము దానము చేశావా? అని మరల అగిడిరి. ఇంకా చేయలేదని వేడుకొనిరి. వారు దీనార్లు తెప్పించుకొని తమ చేతిలో పెట్టుకొని లెక్కబెట్టిరి. ఈ ప్రపంచమును వీడుతు అల్లాహ్‌తో భేటి అగుతున్నప్పుడు ఈ దీనార్లు నా దగ్గర వున్నచో ముహమ్మద్‌కు అల్లాహ్‌పై ఎలా నమ్మకము వున్నట్లగును? అనంతరం ఆ దీనార్లను దానము చేశారు. అదే రోజు మృతి చెందారు. (మజ్‌మవుజ్జవాయిద్ హైసమీ సంపుటి 9 పుట 13 బేరూత్) అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ వబారిక్ వసల్లిమ్.

వారి నిజమైన అభిమాని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్ వ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం వారి జీవిత చరిత్రను వివరిస్తు ఇట్లనిరి.

“...అల్లాహ్ తఆలా అనేక నిధుల తలుపులను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు తెరిచెను. వారు సల్లం వాటన్నిటిని దైవ మార్గములో ఖర్చు చేశారు. తమ కడుపు నింపుకొనుటకు ఒక్క గింజను కూడ వాడుకోలేదు. ఎలాంటి భవనము నిర్మించలేదు, దర్బారు కట్టించలేదు. పేదల గృహముల కంటే అధిక ప్రాధాన్యత లేని మట్టితో కట్టిన ఒక చిన్న గదిలో జీవితం మొత్తం గడిపిరి. చెడు చేసినవారితో మంచి చేసి చూపారు. దుఃఖము కలిగించిన వారికి వారి ఆపద సమయంలో తమ ధనముతో సుఖ సంతోషాలు కల్పించిరి. నిద్రించుటకు అధికంగా నేలపైనే పరుపు వుండేది. నివసించుటకు చిన్న గుడిసె, భుజించుటకు జొన్నలు లేదా ఆకలితోనే సరిపెట్టుకునేవారు. ప్రాపంచిక ఆస్తి పాస్తులు తరచుగా వారికి ఇవ్వబడినవి. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ పవిత్ర హస్తములకు ప్రాపంచిక ధూళిని అంటనివ్వలేదు. వారు తాము ధనికునిగా కాక బీదవానిగా వుండుటకు ఎల్లప్పుడు ప్రాధాన్యతనిచ్చిరి. తాము అవతరించిన దినము నుండి తమ గొప్ప మిత్రుడైన అల్లాహ్ వద్దకు చేరునంత వరకు తమ దయామయుడైన దేవుణ్ణి తప్ప మరెవరికి ప్రధాన్యతనివ్వలేదు...”

(బరాహీనె అహ్మదియ్యహ్–రూహాని ఖజాయిన్ సంపుటి 1 పుట 289–290, ఫుట్‌నోట్ నం:11)

కనుక ఏదేని ఒక ప్రభుత్వ అధినేత, పాలకులకు వారి సల్లం స్వంత, కుటుంబ జీవితములోని ఈ విజ్ఞానవంతమైన విషయములు ఆదర్శముగా నిలుచును. ఇలా చేయనిదే వారు ప్రజల, పౌరుల హక్కులను సరియైన రీతిలో పర్యవేక్షించలేరు, చెల్లించలేరు.

నేడు ఇతర పాలకుల విషయము అటుంచితే ముస్లిం నాయకులు సైతం జాతీయ నిధులను స్వంత, కుటుంబ అవసరాల కొరకు ఎంత విచ్చలవిడిగా, ప్రస్తావించలేని విధంగా వాడుకుంటున్నారో మనము చదువుతున్నాము, వింటున్నాము, చూస్తున్నాము. అల్లాహ్ తఆలాయే వారికి సద్బుద్ధి ప్రసాదించు గాక! మన ప్రియతమ నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శములో వెయ్యో వంతును ఆచరించు అనుగ్రహము లభించినను పౌరుల స్థితులు మెరుగు పడవచ్చును.

గౌ॥ శ్రోతలారా! ఇస్లాం ఈ శాంతియుత బోధనను, మానవత్వానికి ఉపకారి అయిన హజ్రత్ అఖ్దస్ ముహ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శమును మన ప్రియతమ ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ నేడు ప్రపంచములోని అభివృద్ధి చెందిన పెద్ద పెద్ద దేశముల చట్టసభల్లో నిలబడి తెలుపుతున్నారు. న్యాయము, ప్రపంచ ఆందోళన, అశాంతి, తీవ్రవాదమును నివారించుటకు, వేగంగా ముంచుకొస్తున్న మూడవ ప్రపంచ యుద్ధము నుండి రక్షించుకొనుటకు ప్రపంచ స్థాయి నాయకులను హెచ్చరిస్తున్నారు.

చివరలో వాటిలోని రెండు పంక్తులను మాత్రమే ప్రవేశపెట్టి నేను నా ఉపన్యాసమును ముగించెదను. 27 జూన్ 2012వ తేదీన క్యాపిటల్ హిల్ వాషింగ్టన్ డి.సి.లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా కాంగ్రెస్, సేంట్‌కు చెందిన ముఖ్య సభ్యులు, వైట్ హౌస్ సిబ్బంది, ప్రభుత్వేతర సంస్థల నాయకులు, వివిధ దేశ ప్రతినిధుల సమక్షములో ఉపన్యాసము చేసిరి. ఇందులో వారిట్లు హెచ్చరించిరి.

“మొదటి ప్రపంచ యుద్ధము ముగిసిన తర్వాత భవిష్యత్తులో మంచి, శాంతియుత అంతర్జాతీయ సత్సంబంధములు ఏర్పడాలని కొన్ని దేశముల నాయకులు ఆశించిరి. కావున ప్రపంచ శాంతి స్థాపనకు ఒక ప్రయత్నంగా లీగ్ ఆఫ్ నేషన్స్ ఏర్పాటు చేయనైనది. ప్రపంచములో శాంతిని ఏర్పాటు చేయుట, భవిష్యత్తులో యుద్ధములను నివారించుట దీని ప్రధాన ఉద్దేశముగా నిర్ణయించబడెను. దురదృష్టవశాత్తు ఈ లీగ్ సూత్రములు, దాని తీర్మాణములలో కొన్ని లోపములు, తప్పులు వుండెను. ఫలితముగా అది మొత్తం జాతుల హక్కులను సరియైన రీతిలో, సమానంగా రక్షించలేక పోయెను. ఈ అసమానతల వలన శాశ్వత శాంతి ఏర్పడలేదు. లీగ్ ప్రయత్నములు విఫలమైనవి. దాని ప్రత్యక్ష ఫలితముగా రెండవ ప్రపంచ యుద్ధము సంభవించినది. దాని తర్వాత జరిగిన సాటిలేని వినాశనము, విధ్వంసము మనందరికి తెలుసు. ఇందులో భాగంగా సుమారు 7 కోట్ల 50 లక్షల ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయిరి. వీరిలో అధిక సంఖ్య అమాయక పౌరులదే వుండెను. ప్రపంచమునకు గుణపాఠముగా ఈ యుద్ధము సరిపోవలసి వుండెను. దీని ఫలితముగా న్యాయబద్ధంగా ఇరు పక్షములోని అందరికి సమంజసమైన హక్కులు లభించుటకు ప్రణాళికలు రచించవలసి వుండెను. తద్వారా ఈ సంస్థ ప్రపంచ శాంతికి ఒక కారణముగా రుజువయ్యేది. నిస్సందేహంగా అప్పటి ప్రభుత్వములు కొంత మేర శాంతి స్థాపనకు కృషి చేసినవి. తద్వారా ఐక్య రాజ్య సమితి ఏర్పాటైనది. కాని ఐక్య రాజ్య సమితి ప్రధాన, ముఖ్యమైన గొప్ప ఉద్ధేశము కూడ పూర్తి కాలేదని త్వరలోనే తేలిపోయినది.”

(ప్రపంచ సంక్షోభము–శాంతి మార్గము: పుట 74–75)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz